# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే: పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్ జిల్లా /నర్సంపేట డివిజన్/ మే 8 అక్షరం న్యూస్/మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి "మాలోత్ కవిత కు మద్దతుగా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి"
బిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

- నర్సంపేట పట్టణానికి కావలసిన మౌలిక వసతులను అందించడంలో శాయ శక్తుల పనిచేసే అభివృద్ధి పరిచిన నన్ను ప్రజలు ఇంటికి పంపారు.
- ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజల మౌలిక వసతులపైన ఇచ్చిన హామీల పైన అవగాహన లేదు.
- ఎన్నికల టైంలో 420 మోసపూరిత హామీలను చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం .
- కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ఇప్పుడు ఓట్లు వేయమని ప్రజలను ఏ మొహం పెట్టుకొని అడుగుతారు.
- కెసిఆర్ హయాంలో ప్రజలకు కళ్యాణలక్ష్మి కావచ్చు, రైతుబంధు కావచ్చు, రైతు బీమా కావచ్చు, ఎలాంటి పథకమైన అర్హులైన ప్రతి ఒక్కరికి సమయానికి పడేవి.
- కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలైనా నేటికీ ఏ ఒక్క పథకానికైనా ఇంతవరకు నిధులు రిలీజ్ కాలేదు.
- నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నర్సంపేటలో 450 పడకలతో జిల్లా ఆసుపత్రిని మెడికల్ కాలేజీని మంజూరు చేయించాను.
- కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత నర్సంపేటలో అరాచకాలు వసూళ్ల దందాలు పెరిగిపోయాయి.
- పేదలకు ఆపద వస్తే ఏ నాయకుని కలవాలో అర్థం కావడం లేదు..
- నర్సంపేటలో శాఖల వారీగా నాయకులు పంచుకొని అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ వసూలు చేస్తున్నారు..
- పేదలు నిర్మించుకునే ఇండ్ల నుండి రోడ్ల పైన వ్యాపారం చేసుకునే వాళ్ళ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు...
- అధికార పార్టీ నాయకుల ఆగడలపైన త్వరలో ప్రజలు తిరగబడతారు..
- నర్సంపేట పట్టణంలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, జంక్షన్లను నిర్మించడంతో పాటు అంతర్గతంగా సిసి బీటీ రోడ్లను నిర్మించడమైనది..
- పట్టణానికి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాగునీటి వసతిని కల్పించడమైనది..





- నర్సంపేట పట్టణానికి చరిత్రలో నిలబడే విధంగా మెడికల్ కళాశాల జిల్లా హాస్పిటల్ పాకాల ఆడిటోరియం లాంటి ఎన్నో మెరుగైన వసతులను కల్పించడం అయినది..
- పాకాలకు గోదావరి నీళ్లు తీసుకువచ్చాను.
- అనేక గురుకుల పాఠశాలను నియోజకవర్గానికి తీసుకువచ్చాను. నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి రోడ్లు వేయించాను.
- నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకే ఓటేసి మాలోతు కవితని గెలిపించండి.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్, క్లస్టర్ భాద్యులు, పట్టణ యూత్ అధ్యక్షులు, కౌన్సిలర్లు లు, అనుబంధ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మే.08 /అక్షరం న్యూస్**
ప్రజా సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శివారు గ్రామాలలో కొత్వాల విస్తృతంగా ఎన్నికల ప్రచారం గావించారు. పెటచెరువు, పిల్లవాగు, కొత్తూరు, గుడిపాడు, బంగారుజాల, శ్రీనివాస కాలనీ లలో జరిగిన కార్యక్రమాల్లో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే నేరవేర్చిందనీ, కాంగ్రెస్ కే అభివృద్ధి సాధ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ జరబన సీతారాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దంచికొట్టిన వర్షం..తడిసి ముద్దైన ధాన్యం

### -కల్లాల్లో చేరిన నీరు..అన్నదాత విలవిల.
### -నేలరాలిన మామిడి, కూరగాయలు.




**శంకరపట్నం/కరీంనగర్/మే 7(అక్షర న్యూస్ )**
తెలంగాణాలో విచిత్ర వాతావరణం నెలకొంది.పలు జిల్లాల్లో పగలు ఎండలు దంచికొడుతున్నాయి.. మంగళవారం మధ్యాహ్నం వర్షం బీభత్సం సృష్టించింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కురిసిన వర్షానికి అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు.ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షంలో తడిచి ముద్దయింది.శంకరపట్నం మండలంలోభారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.కల్లాల్లో నీళ్లు చేరి..రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు.శంకరపట్నం మండలంలో వర్షం భీభత్సానికి..ఒక్క సారిగా ఈదురు గాలుల తో పలు గ్రామాలలో కూరగాయలు,మామిడి రైతులను నష్టపరిచాయి.కేశవపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం,వర్షానికి కొట్టుకుపోయింది. హమాలీలు లోడ్ చేస్తున్న బస్తాల ధాన్యం తడిసిముద్దైంది.మండల పరిధిలోనిపలు గ్రామాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దైంది.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంతో పాటు రోడ్డు పక్క ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయాయి.కేశవపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సిబ్బందిని రైతులు టార్పలిన్ అడగడంతో అందుబాటులో లేవనడంతో రైతులు బయట నుండి ఒక పరదకి రోజుకి రూ.20 చొప్పున తీసుకువచ్చినట్లు అక్షరం ప్రతినిధికి రైతులు తమ గోడును తెలిపారు.మార్కెట్ యార్డులో టార్పాలిన్ లేకపోవడంతో సిబ్బంది పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మార్కెట్ యార్డ్ సిబ్బంది,అధికారులపై జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతన్నలు కోరారు.

## పోలంపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, తిమ్మాపూర్ మే 08 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఖమ్మం తిరుపతి, దొబ్బల కుమార్, దొబ్బల అశోక్, దొబ్బల సురేష్, ఖమ్మం అశోక్, ఖమ్మం హరీష్, ఖమ్మం సంపత్, నెల్లి రవి.. కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు సాగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరుతున్నారంటే కేవలం అభివృద్ధిని చూసి చేరుతున్నారని ముందు ముందు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవకై రుణపడి ఉంటామన్నారు.
అందరు సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, డీసీసీ ఆఫీసు ఇంచార్జ్ గోపు మల్లరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన రవి, గ్రామశాఖ అధ్యక్షులు గుంటి మల్లేశం, సీనియర్ నాయకులు కనకం కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎండి ఆశీక్ పాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం రాజేందర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అంకూస్ నాయకులు దొబ్బల శేఖర్, బుడిగే మోహన్, పడాల అనిల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**శంకరపట్నం/ కరీంనగర్/మే 7(అక్షరం న్యూస్)**
అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కేశవపట్నం ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామానికి చెందిన గొల్లెన సమ్మయ్య (53) అప్పు తీసుకువచ్చి నూతన ఇంటి నిర్మాణం చేశారు.తీసుకున్న అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురై ఆదివారం ఇంటి వద్ద పురుగుల మందు సేవించాడు.గమనించిన కుటుంబీకులు,స్థానికులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు నిర్ధారించారు.అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.

## గడప గడపకు కాంగ్రేస్ లీడర్ల ప్రచారం...

### సీనియర్ నేత భాగ్యరాజ్ ఆధ్వర్యంలో...



**మెదక్ బ్యూరో, తూప్రాన్, మే07(అక్షరం న్యూస్):**
మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయ పేట గ్రామంలో నిన్నటి రోజు ఇంటింటికి ప్రచారం చేస్తున్న స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్, మరియు గ్రామ అధ్యక్షుడు మొజంబిల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పదేళ్లు విధ్వంసం సృష్టించిన కేసీఆర్‌కు ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ విమర్శించారు.లి ఓటమి తర్వాతనైనా కేసీఆర్‌లో మార్పువస్తుందని, రైతులకు క్షమాపణ చెప్పి ఓట్లు అడుగుతారని ఆశించామని కానీ, ఆయనలో మార్పు రాలేదని దుయ్యబట్టారు. సరికదా, ఈ ప్రభుత్వం పడిపోతుందంటున్నారని మండిపడ్డారు.లిఈక్రమంలోనే కేంద్ర సర్కార్‌పై స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లితెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులను మోదీ గుజరాత్‌కు తరలించారనిలి ఆరోపించారు. ఆయన గుజరాత్‌కు మాత్రమే ప్రధానా? దేశం మొత్తానికా? అని నిలదీశారు. లిఈ పదేళ్లలో తెలంగాణకు మోదీ గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారనిలి మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యరెడ్డి,సిద్దిరాములు,డప్పు కుమార్,ఆకులస్వామి,నాగరాజ్, కొత్తగొల్లరాజు,సాకలస్వామి. దండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికో విద్యార్థిని సాయి సుదీక్షిత కు 28 వ నెల చెక్ ను అందజేసిన సేవా స్పూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్

**జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ గాంధీనగర్ కు చెందిన గద్దల అనిల్ కుమార్ కుమార్తె సాయి సుదీక్షిత మెడిసిన్ విద్యార్థినికి.28నెలలుగా ప్రతి నెల మొదటి వారంలో సేవా స్పూర్తి ఫౌండేషన్ తరుపున విద్యార్థినికి రెండు వేల రూపాయలు అందజేస్తున్న విషయం తెలిసిందే అందులో భాగంగా బుధవారం రోజున గాంధినగర్ లోని సాయి సూదీక్ష ఇంటి వద్దకు వెళ్లి రెండు వేల రూపాయల చెక్ ను విద్యార్థిని తండ్రి గద్దల అనిల్ కుమార్ కు అందజేయడం జరిగిందని సేవా స్పూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మల్లేష్ తెలిపారు అనంతరం మల్లేష్ మాట్లాడుతూ గత 28 నెలల నుండి సాయి సుదీక్ష కు ఇచ్చిన మాట తప్పకుండా సేవా స్పూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ప్రతినెల సాయి సుదీక్ష కు ప్యాకెట్ మని ఇవ్వడం జరుగుతుందని ప్రతి నెల సహకారం అందిస్తున్నా ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా సాయి సుదీక్ష తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ అన్నారు



## సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం : ఎమ్మెల్యే మక్కాన్సింగ్





**జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేరుస్తామని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అన్నారు బుధవారం సింగరేణి ఆర్జీ వన్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని కోరారు. సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వంశీ విద్యావంతుడు పారిశ్రామికవేత్త అని అన్నారు. భారత రాష్ట్ర సమితి పని అయిపోయిందని కార్మికులకు ఏనాడు కనిపించని న్యాయం చేయని నాయకులకు ఓటు వేయవద్దని కోరారు. ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహంకాళి స్వామి బొంతల రాజేష్ వంగ లక్ష్మీపతి గౌడ్ పుట్ట రమేష్ పాత పెల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీల వద్ద ఎమ్మెల్యే విజయ్ ఎన్నికల ప్రచారం

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలిపించాలని వినతి



**పెద్దపల్లి రూరల్ మే 8 అక్షరం న్యూస్**
పెద్దపల్లి మండలంలోని మూలసాల, బొజ్జన్నపేట గ్రామాలల్లో బుధవారం రోజున మహాత్మ గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను బలపరుస్తూ మే 13 వ తేదీన జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసం కాంగ్రెస్ కు ఓటు వేయించుకొని పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది

### బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎల్లంపల్లి, మొర్ మూర్ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలను పని స్థలాల్లో బుధవారం రామగుండం బీజేపీ ఇంఛార్జి కందుల సంధ్యారాణి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీళ్ళు లేవు, డ్యాం లు ఎండిపోయాయి. రైతులు, మత్స్యకారులు నష్టపోయారు. రాహుల్ గాంధీ ప్రధాని అనే ఆలోచనే దండగ ఇక ఇక్కడ ఓటు వేసి ఎం లాభం ఉంటదో ఆలోచించాలి. ఉపాధి హామీ కూలి 150 ను 300 రూపాయలు చేసింది మోడీ ప్రభుత్వం. గ్రామాలలో వేసిన రోడ్లు, బల్బులు, ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మాణం, గ్రామాలలో నూతన పంచాయితీ భవనాలు, మహిళా రుణాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు ఇస్తున్నది మోడీ ప్రభుత్వం. గతం లో బాంబ్ బ్లాస్ట్ లు జరిగేవి మోడీ వచ్చాక దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నాడు. 500 ఏళ్ల అయోధ్య రాముని గుడి కట్టిచ్చింది మోడీ. అటువంటి మోడీ మీదనే కాక రాముని మీద అక్షింతల మీద అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఆలోచన చేయండి. పెద్దపల్లి లో మోడీ ని బలపరిచే గోమాస శ్రీనివాస్ కి ఓటు వేసి గెలిపించాలని నినదించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బాణాల స్వామి, మాడ ప్రభాకర్ రెడ్డి, శాఖపురం కుమార్, యశ్వంత్, బొబ్బిలి రాము, దుర్గం రామకృష్ణ, వేముల రాజ్ కుమార్, ఈసరి నర్సయ్య, బరుపటి నారాయణ, బూడిద హర్ష తదితరులు పాల్గొన్నారు.

# అమలు చేయని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న పాలకవర్గాలు

### ఎంసిపిఐ(యు) మద్దతు తెలిపిన అభ్యర్థులకు ఓటెయ్యాలి
### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ మే 8 అక్షరం న్యూస్/నర్సంపేట**

ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అమలు చేయని హామీలను గుప్పించి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టాక ప్రజలపై సవారి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్న పాలకవర్గాల అభ్యర్థులను ఓడించాలని, బిఎల్ఎఫ్, ఎంసిపిఐ(యు) బలపర్చిన అభ్యర్థులను ఆదరించి ఓటేయాలని తద్వారా వామపక్ష సామాజిక శక్తులను బలపరచాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కలకోట్ల యాదగిరి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను విస్మరించి కొత్త హామీలతో ప్రజలను ఇబ్బందుల పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆ పార్టీ నాయకులు బహిరంగంగానే రాజ్యాంగాన్ని మారుస్తామని మను వాదాన్ని అనుసరిస్తామని చెప్తున్నారని ఇది భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఇలాంటి బిజెపి మోడీ పాలనకు చరమగీతం పాడకపోతే భారత ప్రజలు నియంతృత్వం మతోన్మాదం పాసిస్తూ పాలనలో తీవ్రంగా అణిచి వేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ అంటూ పాత పద్ధతుల్లోనే పెట్టుబడుదారి పాలనకు బాటలు వేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో వామపక్ష పార్టీలు సామాజిక శక్తులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందు సాగాలని తద్వారా ఎర్రజెండా ఉనికి నిలబడి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి ఎంసిపిఐ(యు) మద్దతు పోటీ చేస్తున్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే మాజీ ఖమ్మం జడ్పీ చైర్మన్ వివాద



రహితుడు చందా లింగయ్య కత్తెర గుర్తుకు ఓటు వేసే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు నాగెల్లి కొంరయ్య యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్ దామ సాంబయ్య డివిజన్ కమిటీ సభ్యులు కుక్కల యాకయ్య బండారి మల్లేష్ మోటం సురేష్ పెరబోయిన అయిలోని రాఘవయ్య స్వరూప ప్రమీల రాజేష్ కాజా దేవమ్మ సుభద్ర జ్యోతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగ చర్యలు

### వానాకాలం లో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందువటులో ఉంచాలి జిల్లా కలెక్టర్ : డాక్టర్ ప్రియాంక అల




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.08/ అక్షరం న్యూస్**

వానాకాలం లో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందువటులో ఉంచాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పేర్కొన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ హాలులో జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్ కు సంబంధించిన విత్తనాలు మరియు ఎరువుల ఏర్పాటు ప్రణాళిక సమాయక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా కావాల్సిన పత్తి, మొక్కజొన్న మరియు మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని, పత్తి విత్తనాలను గరిష్ట అమ్మకం ధర 864 /- ప్యాకెట్ చొప్పున మాత్రమే అమ్మాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే సంబంధిత డీలర్లపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యమైన విత్తనాలను రైతులు సాగు చేసేలా రైతు వేదికలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే వాన కాలంలో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని, కావున సాగు విస్తీర్ణం పెరుగుతుందని దానికి అనుగుణంగా విత్తనాలను ప్రణాళికాబద్ధంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మరియు డీలర్లను ఆదేశించారు. జిల్లాలో పత్తి 2,16,625 ఎకరాలలో, మొక్కజొన్న 60 వేల రెండు వందల ఎకరాల్లో మరియు మిరప 32 వేల 168 ఎకరాల్లో సాగు ప్రణాళిక ఉందని దానికి అనుగుణంగా విత్తనాలతో పాటు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డీలర్లు విత్తనాలను అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు లూజుగా విత్తనాలను, గుడ్డ సంచుల్లో విత్తనాలను కొనుగోలు చేయరాదని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల నమూనాలను సేకరించి విశ్లేషణ ప్రకారం విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో చెరువులలో పుడుక తీసిన మట్టిని పంటచేనులకు వాడుకునే లాగా రైతులను అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా డివిజన్ స్థాయి వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, మరియు విత్తనాలు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు

### జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్
### ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్ల నిర్వహణ



**పెద్దపల్లి, ప్రతినిధి మే -08 అక్షరం న్యూస్**

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా లిజిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ యూనిట్ లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సంబంధితవివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి అందరి సంతకాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్ లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార హెూరు.. బీఆర్ఎస్ జోరు..




**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 08(అక్షరం న్యూస్):**

పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బి ఆర్ ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ గెలుపే లక్ష్యంగా బి.ఆర్.ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. బుధవారం మండలంలోని ముల్కనూరులో బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రైతుబంధు బకాయిలు, కరెంటు కోతలు వంటి అంశాలు ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు అందించిన పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను బలపరుస్తూ, ఈ నెల13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాడుగుల అశోక్, ఎల్తూరి ప్రేమ్ రాజ్, మాడుగుల తిరుపతి, గుడికందుల రాజు, గుడికందుల పూర్ణచందర్, మాడుగుల నరేందర్, గొర్రె సదానందం, కండె చిరంజీవి, గొర్రె నాగరాజు, పచ్చునూరి సదానందం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 08 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం నవాబుపేట గ్రామంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి ఏంపి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ఎన్నికల ప్రచారంలో బాగంగా జాతీయ ఉపాది హామీ కూలీల వద్దకు ఐకేపీ సెంటర్ హమాలీ కూలీల వద్దకు వెళ్లి నవాబుపేట కాంగ్రేస్ పార్టీ అధ్వర్యంలో మజ్జిగ ప్యాకేట్లు పంపిని చేయడం జరిగింది. అనంతరం కాంగ్రేస్ 100 రోజుల పాలన గురించి వివరించి ఈ నెల 13 తారీకు జరగబోయే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని బారి మెజార్టీతో గెలిపించుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఆయిందాల కొమురయ్య, ఇమ్మడిచెట్టి సారయ్య , రొడ్డ కుమార్ ,శాగర్ల తిరుపతి , రామినేని రవి, ఐలయ్య, ఓలపు బాపు , బోనగిరి రాజేందర్, శాగర్ల కుమార్, మల్లోరి మల్లారెడ్డి, చంద్రారెడ్డి, ఐలు కుమార్, గాదం అబిలాష్, రేకులసుదాకర్, సిద్ద కుమార్ , గాజుల శ్రీనివాస్ , ఆయిందాల రాజయ్య, బుద్దార్థి అశోక్ ,తోగరి ఓదెలు, కొక్కుల సమ్మయ్య, సుంకరి కొమురయ్య, మరియు కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మూడు దశాబ్దాల నుండి గెలుస్తూ. . అభివృద్ధి చేయని కాకా కుటుంబ ఇప్పుడు గెలిస్తే చేస్తారా

**- బీజేపీ రామగుండం ఇంఛార్జి కందుల సంధ్యారాణి**





**జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఆర్జీవన్ 11ఏ ఇంక్లైన్ గని లో బుధవారం ప్రచారం నిర్వహించిన రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి పెద్దపల్లి బీజేపీ పార్లిమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గ
కి ఓటు వేయాలని అభ్యర్థిస్తు సింగరేణి బి ఎం ఎస్ సంఘం అధ్యక్షుడు యాదగిరి సత్తన్న తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కందుల సంధ్యారాణి కార్మికులతో మాట్లాడుతూ ఈ ప్రాంత బిడ్డకు అవకాశం ఇవ్వండి. బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కి ఓటు వేసి దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచండి. మాయమాటలకు మోసపోవద్దు. ఓటు తో బుద్ది చెప్పండి. గెలిపిస్తే పరిశ్రమలు తెస్తాం అని కొత్తగా మాట్లాడుతున్నారు. 3 దశాబ్దాలుగా ఓట్లు వేసి మనం గెలిపిస్తే వేరే ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు , పరిశ్రమలు పెట్టీ అక్కడ అభివృద్ధి చేస్తూ అక్కడ ఉద్యోగాలు ఇస్తూ పెద్దపల్లి కి మాత్రం మొండి చెయ్యి చూపిస్తూనే ఉన్నారు. ప్రపంచ దేశాలు మోడీ వైపు చూస్తున్నారు అంటే మోడీ చేస్తున్న అభివృద్దే. ఈరోజు 400 సీట్లు బీజేపీ గెలవబోతుంది అందులో పెద్దపల్లి సీటు కూడా ఉంటే మనకి గుర్తింపు ఉంటుంది. ఎలాగైతే మూత పడిన ఎరులకర్మాగారం మోడీ వచ్చాకనే పునః ప్రారంభం జరిగిందో అలాగే భవిష్యత్ లో కార్మికుల సమస్యలు పోయి, అభివృద్ధి ఫలాలు కావాలంటే కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి నిధులు తెచ్చే నాయకుడు కావాలి. ఆ నాయకుడు బీజేపీ నాయకుడు అయితేనే అవకాశాలు మెండుగా ఉంటాయి కాబట్టి గోమాస శ్రీనివాస్ కి ఓటు వేసి పెద్దపల్లి అభివృద్ధి కి పాటుపడాలి అని నినదించారు. ఈ కార్యక్రమం లో యతిపతి సారంగపాణి, సాయివేని సతీష్ యాదవ్, ఆకుల హరిన్ పటేల్, మదాసీ రవీందర్, వేణుగోపాల్, లింగం నాయక్, పోతురాజు భాస్కర్, తిరుపతి, సమ్మయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి అండ..!

### - శ్రీసీతారామ సేవా సమితి ద్వారా ఆర్థిక సహాయం
### - బాధితురాలిని దాతలు ఆదుకోవాలి

**జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

క్యాన్సర్‌తో బాధపడుతున్న నిరుపేద మహిళ ఎడ్లపల్లి మణమ్మను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు కోరారు. గోదావరిఖని సంజయ్ నగర్ లో ఉంటున్న బాధితురాలిని బుధవారం శ్రీసీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, బిల్లా శ్రీదేవి, సరితలక్ష్మీ, ఫాతిమా, పి.చంద్రకళ, లత, కొండు రమాదేవి, కొప్పుల శ్రీనివాస్, కొంగల లక్ష్మణ్ కలుసుకున్నారు. బాధితురాలికి సేవా సమితి ద్వారా రూ.3,000, సేవా సమితి సభ్యుడు కార్తీక్ మరో రూ.2,000, మొత్తం రూ.5,000/- అందజేశారు. అనంతరం బాధితురాలితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అందరం అండగా ఉంటామని, అధైర్య పడవద్దన్నారు.

ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ...

మంథని ప్రాంతానికి చెందిన ఈ బాధితురాలికి క్యాన్సర్ లాస్ట్ స్టేజ్ లో ఉందని, కీమో ట్రీట్మెంట్ చేపించు కోవడానికి చేతిలో చిల్లిగవ్వలేక గోదావరిఖనిలోని తన తమ్ముడి ఇంట్లో ఉంటుందన్నారు. కూలిపని చేస్తున్న తమ్ముడే చాలీచాలని వచ్చే కూలి డబ్బులతో వైద్యం అందించాలని ఆసరాగా ఉంటున్నాడని, కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న ఈ బాధితురాలు ఒకవైపు సరైనా ఆహారం తీసుకోక, ఇంకోవైపు ట్రీట్మెంట్ పొందలేక రోజు రోజుకు ఆరోగ్యం క్షిణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తల్లిని మానవత్వంతో ఆదుకోవడానికి దాతలు ముందుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ, కంది సుజాత, బిల్లా శ్రీదేవి, సరితలక్ష్మీ, ఫాతిమా, పి.చంద్రకళ, లత, కొండు రమాదేవి, కొప్పుల శ్రీనివాస్, కొంగల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి

### పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి లకు బుద్ధి చెబుతాం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు: ముత్యాల విశ్వనాథం
### సీపీఐ బలపరచిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ పాల్వంచ లో విస్తృత ప్రచారం



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.08/ అక్షరం న్యూస్**

ప్రజాస్వామ్యం సెక్యులరిజం పరిరక్షణకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. సీపీఐ బలపరచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం పలు వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ పదేళ్ల బిజెపి పాలనలో ప్రజలు మతాల మధ్య చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నించిందే తప్పితే దేశ అభివృద్ధికి పాటుపడలేదని ఆరోపించారు. మళ్ళీ బిజెపి ప్రభుత్వం వస్తే దేశం మరింత ప్రమాదంలో పడుతుందని అన్నారు. దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ మెజార్టీ సాధిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ప్రజా ఆదరణ కోల్పోయిన పార్టీలుగానే మిగులుతాయని అన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ గడిచిన 10 సంవత్సరాలలో ప్రజలకు తీరని అన్యాయం చేశాయన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, ఎస్. కె. పాషా, వై వెంకట్రామయ్య, కోరే కృష్ణ, గాలి పద్మ, లక్ష్మి, జకరయ్య, గణేష్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**సూర్యాపేట/నేరేడుచర్ల/మే 08 (అక్షరం న్యూస్):-**

నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలోబుదవారం శాంతినగర్, కమలానగర్ ,బట్వాన్ కుంట లో గడపగడపకు తిరుగుతూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ సి పీ ఎం పార్టీ నాయకులు కొదమగుండ్ల నగేష్ వార్డ్ కౌన్సిలర్ నాగయ్య కుంకు శ్రీను చిన్న సీతారాం రెడ్డి కృష్ణారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ సురేష్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు కట్ల గణేష్ రెడ్డి కొణతం ఆదిరెడ్డి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ శ్రీను గుంటూరు శ్రీను లీలా మానుష రెడ్డి తాళ్ల సీతారాం రెడ్డి పాపిరెడ్డి నూకల రాంరెడ్డి పోరెడ్డి లింగారెడ్డి గజ్జల కోటేశ్వరరావు తాళ్ల వెంకటరెడ్డి నూకల వెంకట్ రెడ్డి తాళ్ల రవీందర్ రెడ్డి ధరావత్ శంకర్ కృష్ణ నూకల లక్ష్మారెడ్డి నటరాజ్ కాసాని సైదులు కొణతం రాంరెడ్డి పాల్వాయి కృష్ణమూర్తి పాండు నాయక్ ఎడ్ల సైదులు మచ్చ వెంకన్న నందిపాటి మట్టయ్య ఇంజమూరి వెంకన్న మచ్చ రవి కాసాని శ్రీను ఇంజమూరి బంగారుబాబు తాళ్ల వెంకటరెడ్డి కాసాని చిన్న సైదులు వాసా నాగేష్ మట్టయ్య కొనతం రంగారెడ్డి. మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది...



## మంచి రోజులు రావాలంటే బిఆర్ఎస్ కి ఓటెయ్యాలి



సూర్యాపేట/నేరేడుచర్ల/మే 08 (అక్షరం న్యూస్):-
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు,గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశానుసారం నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో బుధ వారం రోజు మేడారం, బక్కయ్య గూడెం,పత్తెపురం గ్రామంల్లో గడప గడప కు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుకి ఓటు వేయాలని కోరారు,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిందని ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో వారిని ప్రజలు నమ్మేలా లేరని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రస్తుతం గుర్తించారని ఈ సందర్భంగా వారికి తెలిపారు,ఈ ప్రచార కార్యక్రమంలో,మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు,నాయకులు రాపోలు నవీన్ కుమార్,మాజీ జడ్పీటీసీ అన్నపు రెడ్డి నారాయణ రెడ్డి,వస్కుల సుదర్శన్,పెద్దపంగు ఉపేందర్,అరె సైదులు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాతలకు ఘన సన్మానం...



సూర్యాపేట/నేరేడుచర్ల/మే 08 (అక్షరం న్యూస్):-
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో"ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం" సందర్భంగా రక్తదాతలకు సన్మానం ప్రపంచవ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు ఇతర స్వచ్ఛంద సంస్థల రక్తదాన శిబిరాల సందర్భంలో తమ మానవత్వాన్ని చాటుతూ రక్తదానం చేస్తూ అత్యవసర చికిత్సల సందర్భాల్లో రక్తం అవసరం అవుతున్న ఎంతోమంది ప్రమాద బాధితులు మరియు రోగుల ప్రాణాలు రక్తదాతలు నిలుపుతున్నారు. నేరేడుచర్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో రక్తం అవసరమయ్యే బాధితులకు రోగులకు లైఫ్ షేర్ ఫౌండేషన్ ద్వారా వ్యవస్థాపకుడు పోకబత్తిని రాజేష్( నేరేడుచర్ల) తను 34 సార్లు రక్తదానం చేయడంతో పాటు గత నాలుగు సంవత్సరాలుగా తన స్నేహితులను రక్తదానం చేయడంలో ప్రోత్సహిస్తూ మానవత్వం కలిగిన యువకులతో రక్తదానం చేయిస్తూ రక్తంఅందించడంలో అవిరల సేవలు లైఫ్ షేర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నాడు ఇదేవిధంగా పట్టణానికి చెందిన యారవ సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డి లు ఈ విధంగా రక్త దాతలుగా సేవలందించడం గొప్ప విషయం అన్నారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వీరి సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కరించింది రానున్న కాలంలో అనేకమంది వీరి స్ఫూర్తితో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరింది కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు పూర్వాధ్యక్షుడు కందిబండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కర్రీ సూర్యనారాయణ రెడ్డి రాచకొండ శ్రీనివాసరావు సభ్యులు ఎస్.కె యూసఫ్ చిత్తలూరి సైదులు ఉప్పుల లక్ష్మారెడ్డి చిలక రాజు శ్రీను పాశం లూకాస్ కొత్త లక్ష్మణ్ చామకూరి వీరయ్య శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం...

- **పోరిక బలరాం నాయక్ గెలుపు తథ్యం...**
- **కాంగ్రెస్ యువజన నాయకులు తరాల వీరేష్ యాదవ్...**



మహబూబాబాద్/కేసముద్రం/మే8/అక్షరం న్యూస్:-
కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ యువజన నాయకులు తరాల అర్చన వీరేష్ యాదవ్ అన్నారు.బుధవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని జమలాపురంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రభురాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డిసిసి జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాలతో కాంగ్రెస్ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో ప్రజల కష్టాలు తీరుతాయని సాధారణ ఎన్నికలలో ప్రజలు బలంగా నమ్మి తీర్పునిచ్చారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసినట్లయితే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఎన్నికల హామీలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు.బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒకటేనని ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు వీరిని నమ్మే పరిస్థితి లేదన్నారు.జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు ఎప్పుడో ఖరారయిందన్నారు.నాలుగు లక్షల మెజారిటీతో పోరిక బలరాం నాయక్ ను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ఉప అధ్యక్షుడు ధరంసొత్ సేవాల్,మాజీ వార్డ్ సభ్యులు పరాంకుశం అన్నపూర్ణ శ్రీహరి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అయూబ్ ఖాన్,సీనియర్ నాయకులు బానోత్ బాలు నాయక్,విజేందర్ రెడ్డి,ధనమ్మ,శ్రీకాంత్,మహేష్ కొమ్మాలు తదితరులు పాల్గొన్నారు....

# సొంత ఎన్నికల కన్నా ఎక్కువ శ్రమిస్తున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్

జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించడానికి పడుతున్న శ్రమను గమనిస్తున్న వారికి ఆశ్చర్యం కలుగుతోంది. మొన్న అక్టోబర్ నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మక్కాన్సింగ్ తన సొంత ఎన్నికలను మించి ఈసారి ప్రచారంలో పాల్గొనడం సర్వత్రా చర్చనీయాంశమైంది గత పది రోజులుగా ప్రతిరోజు ఉదయం నుంచి వదులుకొని రాత్రి వరకు సుడిగాలి పర్యటనలు చేస్తూ పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశి గెలుపు కోసం ఆయన పడుతున్న తపన కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉత్సాహంలో ముంచెత్తుతోంది. ఎర్రటి ఎండలు 46 డిగ్రీల ఉష్ణోగ్రత.. రాత్రి కూడా తగ్గనీ వేడి గాలుల్లో రాజు ఠాకూర్ రామగుండం నియోజకవర్గం సుడిగాలిలా చుట్టేస్తున్నారు. ఉదయం 6 గంటలకే బొగ్గు గనులపై ప్రచారం చేస్తూ కార్మికులను కలుస్తూ మళ్లీ ఇంటికి వచ్చి గంట గడిచిందో లేదో 9 గంటలకే మరో డివిజన్లో ప్రచారానికి వెళ్తున్నారు. వీధులు వాడలో తిరగడమే కాకుండా రాత్రిపూట రోడ్ షోలు కూడా చేస్తున్నారు. మధ్యాహ్నం కుల సంఘాలు అసోసియేషన్లు ఉద్యోగ కార్మిక సంఘాల సమావేశాలు నిర్వహిస్తూ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహిస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. మరోవైపు వివిధ



ప్రాంతాల నుంచి సంఘాల నుంచి పార్టీల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలను పార్టీలో చేర్చుకుంటున్నారు. సమావేశ స్థలాల్లోనే కాకుండా ఇంటి వద్ద కూడా పార్టీలో చేరికలు నిర్వహిస్తున్నారు. ఒకవైపు డివిజన్ మరోవైపు పాలకుర్తి అంతర్గాం రామగుండం మండలంలో గ్రామాల్లో తిరుగుతూ రైతులను కలుసుకుంటూ ఓట్లు అడుగుతున్నారు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ ఉన్న లేకపోయినా ప్రచారం ఎక్కడ ఆగడం లేదు. రోజురోజుకు ఉధృతంగా ప్రచారం నిర్వహించడంలో ప్రత్యేక శైలుని కనబరుస్తున్నారు మక్కాన్సింగ్. అంతేకాకుండా మక్కన్ సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ కూడా శక్తి వచన లేకుండా ప్రచారంలో పాల్గొంటున్నారు. భర్త ఒకవైపు భార్య ఒకవైపు ప్రచారం చేయడమే కాకుండా ఒక్కోసారి కలిసి కూడా ప్రచారంలో పాల్గొంటున్నారు. పార్టీ ఎన్నికల కమిటీలు ఏర్పాటు చేయడం రోజు సమీక్ష చేసి తగిన ప్లానింగ్ ఇవ్వడం రాత్రివేళ ప్రచార సమీక్ష చేయడం తిరిగి మరో రోజు ప్రచార కార్యక్రమాన్ని ప్రణాళికను సిద్ధం చేయడం సింగ్ ప్రత్యేకత. ఈ రోజుల్లో ఒక అభ్యర్థి కోసం ఇంత నిజాయితీగా పనిచేసే వారు ఉంటారా... అని ముక్కున వేలేసుకుంటున్నారు కొందరు. కానీ కాంగ్రెస్ పార్టీ కోసం ఆయన పడుతున్న శ్రమ తపన నిజాయితీ చూసి అనేకమంది ఆకర్షితులవుతున్నారు. సొంతంగా ప్రచారంలో పనిచేస్తున్నారు. రామగుండం నియోజకవర్గం లోనే కాకుండా ఆయన బెల్లంపల్లి మంచిర్యాల చెన్నూరు లో కూడా బహిరంగ సభలో పాల్గొని తన వాగ్దాటితో పలువురుని ఆకట్టుకున్నారు. సొంత ఆస్తులు సంపాదించుకొని డబ్బు సంపాదించుకొని పక్క వారికి ఏమాత్రం సహాయం చేయకుండా తమకు పోటీ ఎవరు ఉండవద్దని పక్కవాన్ని ఎలా ఓటమి పాలు చేయాలా అని స్వార్థంతో కుట్రతో ఆలోచించే రాజకీయ నాయకులు ఉన్న ఈ రోజుల్లో రాజ్ ఠాకూర్ వ్యవహరిస్తున్న తీరు పలువురు ప్రశంసలు అందుకుంటోంది.

## రఘురాం రెడ్డి విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ లో చేరిన 200 కుటుంబాలు**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.08 /అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణం వెంగళరావు కాలనీ నందు కాంగ్రెస్ నాయకులు ఏడవల్లి కృష్ణ, కోనేరు చిన్ని, ఉకంటి గోపాలరావు, కొత్వాల శ్రీనివాసరావు ,నూకల రంగారావు అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో సుమారు 200 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రామ సహాయం రఘురామ రెడ్డి విజయంలో ప్రతి ఒక్కరూ భాగా స్వామ్యులు కావాలని, కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై మి అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని, మన నాయకుడిని మనం గెలిపించుకొని మన సమస్యలు పరిష్కరించుకోవాలని, అభివృద్ధి బాటలో అడుగులు వేయాలంటే హస్తం గుర్తు పై అందరూ ఓటు వేసి గెలిపించుకోవాలనీ కోరారు.

## గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత సమావేశం



జ్యోతి నగర్ మే 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ గోదావరిఖని బృందావన గార్డెన్ లో బుధవారం సిపిఎం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సిపిఐఎం కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ హాజరయ్యారు. సిపిఎం రాష్ట్ర నాయకులు యాకయ్య రాజిరెడ్డి ముత్యంరావు రామాచారి తదితరుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాట్లాడుతూఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు గారి ఆశీర్వాదంతో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కోరారు.10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు అన్యాయం చేసిన బీజేపీ %డ% బి.ఆర్.ఎస్ పార్టీలను తరిమి కొడదాం.. అని పిలుపునిచ్చారు.నిరుద్యోగులందరికీ ఉద్యోగ కల్పన కాంగ్రెస్ తోనే సాధ్యం అని అన్నారుఈ కార్యక్రమంలో మేయర్ బండి అనిల్ కుమార్ సిపిఐఎం పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్ పోస్టుల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- **అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి**
- **ఇల్లందు సబ్ డివిజన్ లోని అంతర్ జిల్లా చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మే.08 /అక్షరం న్యూస్‌బీ పోలింగ్ పూర్తయ్యే వరకు చెక్ పోస్టుల వద్ద అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు, ఇల్లందు లలితాపురం చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్ నందు స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు మరియు మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాద్యతగా వ్యవహారించాలని అన్నారు. అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్ కు చేరుకుని, పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు, రూట్ మ్యాప్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, సీఐ కరుణాకర్, ఎస్సై ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై సందీప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నేతల ఎన్నికల ప్రచారం

**-పాల్గొన్న ఎంపీటీసీ బైరినేని రాము**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ మే 8 (అక్షరం న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా చిన్న లింగాపూర్ గ్రామంలో ఎంపీటీసీ బైరినేని రాము ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ, సీనియర్ నాయకుడు శ్రీరాముల వెంకటేష్, యూత్ అధ్యక్షులు బోలవేణి అనిల్, భాను, రాజు, చరణ్, పరశురాములు, కొమురయ్య, రాజయ్య మరియు కార్యకర్తలు కలిసి వాడవాడకు ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం చేశారు. చేతు గుర్తుపై ఓటేసి కరీంనగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా వెలిశాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. ఉపాధి హామీ కూలీలతో కలిసి పని చేసి వినూత్నంగా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ మరియు సిరిసిల్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరాలన్న చేతి గుర్తుపై ఓటేయ్యాలనీ కాంగ్రెస్ పార్ట్ నాయకులు కోరారు.

## ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెసరు కుమారస్వామి కాంగ్రెస్ లో చేరిక



కరీంనగర్/సైదాపూర్,మే08(అక్షరం న్యూస్):తెలంగాణ ఫిషరీస్ సొసైటీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెసరు కుమారస్వామి ముదిరాజ్,లస్మన్నపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మ్యాకల మల్లారెడ్డి,మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తిప్పబత్తిని శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ ని వీడి,బుధవారం సైదాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్,మండల సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ గుండారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షలో కాంగ్రెస్ లో చేరారు.మంత్రి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పెసరు కుమార్ స్వామి ముదిరాజ్ మాట్లాడుతూ..సార్వత్రిక ఎన్నికల్లో వెలిచాల రాజేందర్రావు గెలుపు కొరకు తన వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ కొరకు తన వంతు కృషి చేస్తానని అన్నారు,ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కృష్ణయ్య, మండల నాయకులు,సారబుడ్ల రాజి రెడ్డి,బొమ్మగాని రాజు,గోప గోని నవీన్,వెన్నంపల్లి మాజీ ఎంపీటీసీ బైరి రాజు,పెసరు తిరుపతి,గుర్రాల మహేందర్ రెడ్డి,మోలుగురి తిరుపతి, దొనపాటి చంద్రారెడ్డి,దాసరి సందీప్,పెసరు కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 08(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఊరడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని పెద్దసంఖ్యలో మహిళలు ప్రచారంలో హోరెత్తించారు. ఈ సందర్భంగా ప్రకాశ్ మాట్లాడుతూ గడిచిన పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ కి ఓటువేసి గెలిపించాలన్నారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేయాలని, నమూనా ఈవీఎం చూపుతూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు దేవరాజు శంకర్, నాయకులు స్వామి, మ్యాక రాజు, యాకుబ్, పెద్ద సంఖ్యలో మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణా ఆలస్యం కావొద్దు

జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

మెదక్ బ్యూరో, మే09(అక్షరం న్యూస్):

ధాన్యం రవాణా ఆలస్యం కావొద్దని , లారీలలో ధాన్యం రవాణా చేస్తున్నపుడు ఆలస్యం అయితే సహించనని అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు అధికారులకు తేల్చి చెప్పారు. బుధవారం స్థానిక కూల్చారం మండలం లోని సత్య సాయి రైస్ మిల్,నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో ఉన్న వేంకటేశ్వర రైస్ మిల్ ,నర్సాపూర్ మార్కెట్ యార్డు ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేసి రవాణా చేసే సందర్భం లో లారీలు ఆలస్యం అయితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు సిబ్బంది ఉన్నారు.

## కాపోల్ల కనుకయ్య డీజే సాంగ్ షూటింగ్ పూర్తి



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 08(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యాపూర్,గాంధీనగర్, గద్దలబండ పరిసర ప్రాంతాల్లో మనపల్లె మస్తి యూట్యూబ్ చానల్ సమర్పణలో కాపోల్ల కనకయ్య మాస్ డీజే సాంగ్ షూటింగ్ బుదవారం పూర్తి చేసినట్లు లిరిక్స్ రైటర్,సింగర్ అనపురం రమేశ్ తెలిపారు.ఈ డీజే సాంగ్ లో మేయిన్ లీడ్స్ కొత్త వాళ్ళు నితీష్ కుమార్, ప్రవళికలు నటించినట్లు తెలిపారు.లిరిక్స్ రైటర్ సింగర్ అనపురం రమేశ్, మేల్ సింగర్ వేల్పుల సమ్మక్క రవి,మ్యూజిక్ కిట్టు,డీజే కౌశిక్ జిడికే,డ్యాన్స్ మాస్టర్ వెంకట్,సైడ్ డ్యాన్సర్ మౌనిక,శ్రీలత,అభి,బంటి డిఓపి సంతోష్ స్టార్,షూటింగ్ లో రాజు,హర్ష తదితరులు పాల్గొన్నారు. ఈ సాంగ్ త్వరలో మనపల్లె మస్తీ యూట్యూబ్ చానల్ లో విడుదల కానుంది.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనది

- **మెరుగైన భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నాయకులకు ఓటు వేయాలి**
- **పోలింగ్ రోజైన మే 13న సెలవుదినం**
- **ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.08/ అక్షరం న్యూస్‌బీ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, మెరుగైన భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నాయకులకు ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల పిలుపునిచ్చారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డిఓ, డి డబ్ల్యు ఓ మరియు మెప్మా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం స్వీప్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళల అందరితో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, దీనిని గమనించి అర్హులైన మహిళలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. డబ్బు, ఇతర ప్రలోభాలకు లొంగకుండా, మెరుగైన భవిష్యత్తు కోసం సమర్థవంతమైన నాయకులకు ఓటు వేయాలని ఆమె సూచించారు. అందుకే పోలింగ్ రోజైన మే 13ను సెలవుదినంగా ప్రకటించినట్లు చెప్పారు. ఆ రోజున కచ్చితంగా ఓటు వేయడంతో పాటు అర్హులైన ఇతరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడలో మహిళలు మూల స్తంభాలని ఈ సందర్భంగా కలెక్టర్ వ్యాఖ్యానించారు.

### ముగ్గుల పోటీలో పాల్గొన్న అభ్యర్థులను అభినందించిన కలెక్టర్

ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం స్వీప్ కార్యక్రమంలో భాగంగా100 మంది మహిళలతో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, మెప్మా మహిళలు మరియు ఐసిడిఎస్, ఐడిఓసి లోని మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. పోటీలో పాల్గొన్న అభ్యర్థులను కలెక్టర్ అభినందించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. అనంతరం పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. మొదటి విజేతలుగా ఎం రాజేశ్వరి, అఖిల, మరియు శృతి రెండవ విజేతలుగా నాగలక్ష్మి, పుష్పలత మరియు కావ్య మూడవ విజేతలుగా ఉమా, రజిత మరియు ఉషారాణి మరియు కావ్య ప్రోత్సాహక విజేతలుగాస్వరూప, అమల, శ్రీకళ, నాగజ్యోతి, మరియు రాజ్యలక్ష్మి లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, టి డబ్ల్యూ ఓ విజేత, పరిపాలన అధికారి గన్యా, మెప్మా పిడి రాజేష్, డిఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులు జరిగే చోట ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదు

- **జూన్ 5 వరకు ఎన్నికల నియమావళి ఉన్నందున అందరూ జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలి**
- **పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ : ప్రియాంక అల**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.08/ అక్షరం న్యూస్‌బీ పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. బుధవారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఎంపీ ఓలు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ, పోలింగ్ కేంద్రాలు నిర్వహించుచున్న గ్రామ సెక్రెటరీలతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద టెంటు, మంచినీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ సౌకర్యం విధిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

కొన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు ఇంకా పురో గతిలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు , వెంటనే పూర్తి చేసి ఓటర్లు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని పనులను పూర్తి చేసి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించారు .ప్రతి పాఠశాలలో రిపేర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో చేపట్టాలని, తాత్కాలిక మరమ్మత్తులు చేయరాదని హెచ్చరించారు. ఎన్ఆర్ఈజీఎస్ వర్క్స్ జరుగుతున్న చోట చెరువుల నుండి సారవంతమైన మట్టిని రైతుల పొలాలలో ఉపయోగించుకొనుటకు వారి సొంత ఖర్చులపై మట్టి తీసుకువెళ్లలని అట్టి రవాణాకు గ్రామ కార్యదర్శి ఎక్కడ నుంచి మట్టి తీసి వెళుతున్నారు, ఎక్కడికి తీసుకెళు తున్నారు అనే విషయం రసీదు ద్వారా తెలియజేస్తూ పంపాలని ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా ట్రాక్టరు మట్టి రవాణా అక్రమ మార్గం ద్వారా జరుగుతున్నది అని పట్టుపడితే దానికి పంచాయితీ కార్యదర్శి పూర్తి బాధ్యతలు వహించవలసి ఉంటుందని, అతనిపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఎన్నికల నియామవళి ఆచరించి విధులు నిర్వర్తించాలి

ఉపాధి హామీ పథకం పనులు జరిగే చోట ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని, ప్రచారం చేయడానికి వచ్చిన పార్టీ కార్యకర్తలను అనుమతించరాదని, పనులు పూర్తయ్యాక సాయంత్రం సమయంలో ప్రచారం నిర్వహించవలసిందిగా వారిని కోరాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది అందరూ విధిగా ఎన్నికల నియామవళి ఆచరించి విధులు నిర్వర్తించాలని, పోలింగ్ అనంతరం జూన్ 5 వరకు ఎన్నికల నియమావళి ఉన్నందున అందరూ జాగ్రత్తగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించుకునే భాద్యత సిపిఐ...దే

- **రఘురాం రెడ్డి గెలుపుకోసం సిపిఐ విస్తృత ప్రచారం**
- **పట్టణ గ్రామీణ ప్రాంతంలో సిపిఐ శ్రేణుల ఇంటింటి ప్రచారం**
- **బీజేపీ గెలుపును అడ్డుకొని తీరుతాం**
- **సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి : ఎస్.కె. సాబీర్ పాషా**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.08/ అక్షరం న్యూస్ బీ మతోన్మాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజీపీ గెలుపును అడ్డుకొని తీరుతామని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ఉద్ఘాటించారు. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి సిపిఐ మద్దతుతో పోటీ చేస్తున్న రామసాహాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల్లో సీపీఐ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రచార కరపత్రాలు, కాంగ్రెస్ హామీల గ్యారంటీ కార్డులు, గుర్తులు పంపిణీ చేస్తూ రఘురాం రెడ్డిని గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఏడో రోజు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా మాట్లాడు తూ మతోన్మాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ గెలుపును అడ్డుకొని తీరుతామని, పదేళ్ల బీజేపీ పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు ఒరిగిందేమి లేదని, కేవలం అదానీ, అంబానీ, కార్పొరేట్ పెట్టుబడిదారులకు మాత్రమే మోడీ ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించే భాద్యతను సిపిఐ మోస్తుందని, లక్షకు పైగా మెజార్టీని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీనివాస్, యూసఫ్, గడ్డం ప్రభాకర్, పల్నాటి ప్రశాంత్, గొనె సురేష్, నిమ్మాడ్ల వెంకటేశ్వర్లు, కిలారు ప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, చాట్ల సాంబ రెడ్డి సిపిఐలో చేరిక

కొత్తగూడెం పట్టణం కూలి లైన్ కు చెందిన సీనియర్ నాయకులు ఆవల శ్రీనివాస యాదవ్, సన్యాసి బస్తీకి చెందిన ఐలూరి గోపాల్ రెడ్డి, గంగాహుస్సేన్ బస్తీకి చెందిన చాట్ల సాంబ రెడ్డి బుధవారం సిపిఐలో చేరారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ఇరువురికి పార్టీ జెండాను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సీనియర్ నాయకులు పార్టీ, ప్రజాసంఘాల భాద్యతలు చేపట్టి విస్తృత సేవలు అందించడం ద్వారా పార్టీని విస్తృతపర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల సురేష్, పీకే కృష్ణ, దళితసంఘం నాయకులు కూసపాటి శ్రీనివాస్, ముక్తియార్ హుస్సేన్, జాహెద్ హుస్సేన్, ప్రశాంత్, బాజోజు రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో సొంత గూటికి చేరిన తాజా మాజీ సర్పంచ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 08 అక్షరం న్యూస్::

రామగిరి మండలం పెద్దంపేట తాజా మాజా సర్పంచ్ చింతపట్ల నాగరాజు బుధవారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో నాగరాజు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పెద్దంపేట సర్పంచిగా ప్రజల్లోమంచి ఆదరణఉన్న నాయకుడుగా కొనసాగా గ్రామ అభివృద్ధికై సర్పంచ్ గా అప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరగా మళ్లీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరగ మంత్రి శ్రీధర్ బాబు నాగరాజును పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## ఉత్సాహంగా మంత్రి పొన్నం పుట్టినరోజు వేడుకలు




హనుమకొండ/భీమదేవరపల్లి/మే 08(అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ 57 వ పుట్టినరోజు వేడుకలు మండలంలో ఉత్సాహంగా నిర్వహించారు. భీమదేవరపల్లి మండలంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజును పురస్కరించుకొని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముల్కనూరులోని అమరవీరుల స్తూపం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నున్సావత్ భాస్కర్ నాయక్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, ఎదులాపురం తిరుపతి, మీస మహేష్, మాడుగుల ఎజ్రా, గజ్జల సురేష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి షద్రక్, తకిల్, అమర్, మణిదీప్, అంబాల రాజ్ కుమార్, జయంత్, బొల్లి సుమన్, అనిల్, రాజయ్య, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

## రామ సాయం రఘురామిరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి...



యువజన నాయకుడు జవాజీ నాగరాజు

ఖమ్మం/ వైరా మే 8 (అక్షరంన్యూస్)

ఉక్కుఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సాయం రఘురామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు జవాజి నాగరాజు అన్నారు .ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని ,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో మరింత సంక్షేమం పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సాయం రఘురామిరెడ్డి చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు, ఈనెల 13న పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు సింబల్ పై ప్రతి ఒక్కరూ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆయన అన్నారు.

## పదేళ్ల బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 8. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం కోసం కేంద్రంలో కాంగ్రెస్కు పట్టం కట్టాలని, మత విద్వేషాలను రెచ్చగొట్టే పదేళ్ల బీజేపీ పాలనకు చరమగీతం పాడాలని వరంగల్ లోకసభ నియోజకవర్గం కాంగ్రెస్ అబ్జర్వర్ నల్ల మహాత్మ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ పేర్కొన్న అంశాలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలం కావడంతో పాటు నల్ల చట్టాల పేరుతో 714 మంది రైతుల ప్రాణాలను బలిగొన్న పదేళ్ల బీజేపీ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉత్తర, దక్షిణ భారత దేశమంటూ విభేదాలు సృష్టించడం వల్ల ప్రాం జాతీయ ఆర్థిక అసమానతలు ఏర్పడుతున్నాయని, రాజ్యాంగాన్ని మార్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రిజర్వేషన్లను ఎత్తివేసే ఆలోచనలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు,వరంగల్ లోకసభ అభ్యర్థి కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు సమావేశంలో నల్ల శ్రీధర్ రావు,కనకం రమేష్, నరసింహ స్వామి, తీగల నర్సిరెడ్డి,ముగ్గు జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ గెలుపును ఆపేదెవరు...



**• డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి...**

మహబూబాబాద్/కేసముద్రం/మే8/అక్షరం న్యూస్:-

మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక భారీ మెజారిటీతో గెలవబోతున్నారని,ఆయన గెలుపును ఆపేదెవరని డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి అన్నారు.బుధవారం నాడు మండలంలోని సప్పిడి గుట్ట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మూడు నెలలలో నిలబెట్టుకోవడం జరిగిందని తెలిపారు.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల గణన చేపట్టి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను కల్పించడం జరుగుతుందని తెలిపారు.పేద ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని,చదువుకునే విద్యార్థులకు సంవత్సరానికి లక్ష రూపాయలు వారి ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఉపాధి హామీ కూలీలకు ప్రతిరోజు 400 రూపాయలు కనీస వేతనం వచ్చే విధంగా గ్యారెంటీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.స్వామినాథన్ కమిషన్ ఆధారంగా కనీస మద్దతు ధరకి చట్టపరమైన హొదాను కల్పించి రైతుకు న్యాయం చేసే విధంగా,రుణమాఫీని చేసే విధంగా కాంగ్రెస్ గ్యారంటీలను ప్రకటించడం జరిగిందని చెప్పారు.బిఆర్ఎస్,బిజెపిలు అధికారంలో ఉన్నప్పుడు రైతులను,కూలీలను,విద్యార్థులను పట్టించుకోకుండా నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హామీలు అమలుపరచలేదని సభలలో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.10 సంవత్సరాలు కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉండి పథకాలన్నీ అమలు చేయకుండా మూడు నెలల కాలంలో పథకాలను అమలు చేయడం లేదని వివిధ పార్టీలు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కాలేశ్వరం,సుందిళ్ల,మేడిగడ్డ ప్రాజెక్టుల పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు కొట్టుకుపోయే దశలో ఉందని, నిపుణులు ప్రాజెక్టులో ఉన్న నీటిని ఖాళీ చేయాలని సూచించగా,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందే ఖాళీ చేయించడం జరిగిందని,ఈ పాపం బిఆర్ఎస్ పార్టీది కాదా అని అన్నారు.పంటలు ఎండిపోయాయి కాలువలలో నీళ్లు రావటం లేదు అని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్న వారికి నిజం తెలియదా అని ప్రశ్నించారు.ప్రజలందరూ నిజాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీని మరొకసారి ఆదరించి చేతి గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోతు బద్రు నాయక్,లచ్చిరాం,కల్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,బానోత్ రవీందర్,జాటోత్.రాగ్య,వాల్,రామ్,బాలు నాయక్, జాటోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు డిసిసిబి డైరెక్టర్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం/ తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ చలవ వల్ల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, గతంలో మాయ మాటలు కల్లబొల్లి మాటలు, మోసపు వాగ్దానాలతో, పదేళ్ల అధికారం చలాయించిన కెసిఆర్ కుటుంబ పాలనతో దోపిడీ చేసి, అప్పుల తెలంగాణగా మార్చిన కేసీఆర్ మాటలు నమ్మవద్దని, మతాన్ని అడ్డుపెట్టుకొని ఓట్లు అడుగుతున్న బిజెపి మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలుపు కొరకు జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఖమ్మం రూరల్ మండలంలోని పోలేపల్లి దానవాయిగూడెం గోళ్ల పాడు గ్రామాలలో పర్యటించారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశాలలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాకముందు టిఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తానని, దళితుడు ముఖ్యమంత్రి చేస్తానని మాయమాటలతో సోనియమ్మనుమోసం చేసి రైతు రుణమాఫీ చేస్తానని, కేజీ టు పీజీ ఉచిత విద్య అని, నిరుద్యోగులకు భృతి కల్పిస్తానని, తెలంగాణ ప్రజలను మోసం చేసి కెసిఆర్ నమ్మకద్రోహం చేశాడని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, మళ్లీ అదే తరహాలో సానుభూతితో ఓట్లు సంపాదించుకోవాలని వస్తున్న కెసిఆర్ కు ఈసారి డిపాజిట్ కూడా దక్కకుండా చేయాలని అన్నారు.,నల్లధనం ఇతర దేశాల నుండి తెప్పించి ప్రతి మహిళా ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని, పలికిన నరేంద్ర మోడీ గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచి, జీఎస్టీ పేరుతో భారీగా పన్నులు వసూలు చేస్తూ మత రాజకీయాల నడుపుతూ ప్రజలను మోసం చేసిన నరేంద్ర మోడీని చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఉందని, మళ్లీ పూర్వ తెలంగాణ వైభవం కలగాలంటే, దేశ ప్రజలందరూ మత సామరస్యంతో సుఖంగా ఉండాలంటే, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, ఖమ్మం పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం రఘురామిరెడ్డి చాలా సౌమ్యుడని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవడం ద్వారా ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసావిడి శ్రీనివాస్, ఆడెపు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు వెంకటరామయ్య జగన్ గణేష్, బత్తుల లక్ష్మణ్ బత్తుల రాంబాబు, బానోత్ సక్రు బానోత్ అమ్రు భానోత్ తోత్య, సంగోజు రామాచారి, కాసు మల్లేష్ యాదవ్ బి. సతీష్ పి.కృష్ణ గౌడ్, పెద్దినేని హనుమంతరావు, కొర్ని శేఖర్ కిరణ్ గౌడ్, పి. నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని...

**ఉపాధి కూలీలకు కరపత్రాలు పంపిణీ**

**చేస్తూ అభ్యర్థిస్తున్న..**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్**



ఖమ్మం /వైరా మే 8 (అక్షరంన్యూస్)

పెద్ద మునగాల గ్రామంలో రఘురాం రెడ్డి ని అత్యంత మెజారిటీ తో గెలిపించాలని

విస్తృత ప్రచారం అఖిల పక్షం ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను.మాట్లాడుతూ

సీపీఐ సిపిఎం బలపర్చిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కేంద్రం లో అధికారం లోకి వస్తుందని బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి పోయారని మత విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీ నీ చిత్తుగా ఓడించి రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని కోరారు. అనంతరం కూలీలను మరియు గ్రామంలో విస్తృతం గా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

సోల శ్రీను, దాసరి వీరబాబు, మరికంటి ఎల్లయ్య కంచు భీరయ్య తెల్లూరు ప్రకాష్

సిపిఐ మండల నాయకులు వేముల కొండ, రమేష్, పిట్టల రాంబాబు, కవిడ వెంకన్న, తలారి పాపయ్య, తలారి చందు గురవయ్య , అన్వర్ పాషా, తెల్లురు వెంకటేశ్వర్లు, చింతల మల్లయ్య, కొండా సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దస్తగిరి కి నివాళులర్పించిన మంత్రి తుమ్మల



ఖమ్మం / తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

ఉన్నత విద్యను అభ్యసించి,జిల్లా కోర్టులో టైపిస్టుగా తన జీవితాన్ని ప్రారంభించిన దస్తగిరి న్యాయవాదులకు ఎప్పుడు అందుబాటులోఉండి తన వృత్తిని నిగర్వీగా, తన అలుపెరగని వ్యక్తిత్వానికి ఎవరిని ఒప్పించక అందరికి అందుబాటులో ఉండే దస్తగిరి మృతి చెంది పట్ల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తన పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..

## బిజెపికి ఓటు వేస్తే రిజర్వేషన్ రద్దు అవుతాయి..

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి



ఖమ్మం/ వైరా మే 8 (అక్షరంన్యూస్)

వైరాలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి మాట్లాడుతూ బీజేపీకి ఓటు వేస్తే రిజర్వేషన్ రద్దు అవుతాయని మందకృష్ణ మాదిగ మాదిగలను బిజెపికి ఓటు వేయిస్తానని అమ్ముడుపోయారని ఎద్దేవ చేశారు నిజమైన అంబేద్కర్ ఇష్ట అయితే బిజెపికి ఎందుకు కొమ్ముకాస్తున్నారని దళిత గిరిజన వ్యతిరేక పార్టీ బిజెపి అని వారన్నారు. దేశ ప్రధాని రాహుల్ గాంధీ గా చూడాలని 90% ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని వారు తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డికి మాదిగలంతా మద్దతు తెలుపుతున్నామని మాదిగ అంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని వారు సూచించారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని ఆరు గ్యారెంటీలకు ప్రజల్లోకి తీసుకెళ్లి మాదిగల మొత్తాన్ని కాంగ్రెస్ వైపు తీసుకెళ్లి ఓటు వేయించాలని వారు అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒకలగడ్డ చంద్రశేఖర్, వైరా మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేల్పుల మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, గరికపాడు సొసైటీ డైరెక్టర్ మెరుగు రత్నం రాజు, ముసలిమడుగు మాజీ ఎంపీటీసీ తడకమళ్ళ నాగేశ్వరరావు, తాటిపూడి ఉపసర్పంచ్ మన్యం సత్యానందం, మోదుగు రాజు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు అనంతరం వైరాలో రఘురాం రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని అసమర్థులేలుతున్నారు...

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి...
- మాజీ సర్పంచ్ పురం రాజమణి రమేష్...



మంహబూబాబాద్ /కేసముద్రం /మే8/అక్షరం న్యూస్:–

తెలంగాణ రాష్ట్రాన్ని అసమర్థులేలుతున్నారని, అబద్ధపు హామీలతో రాష్ట్రంలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అమీనాపురం గ్రామ మాజీ సర్పంచ్ పురం రాజమణి రమేష్ అన్నారు.బుధవారం నాడు కేసముద్రం మండలం కేంద్రంలోని అమీనాపురం గ్రామంలో మానుకోట బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపుకై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని బూటకపు వాగ్దానాలు చేశారని విమర్శించారు.రూ.500 గ్యాస్ సిలిండర్, కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా రూ.లక్షతో పాటు తులం బంగారం,మహిళా భరోసా కింద ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం ఏంటని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కోతలు, రైతులకు కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను గాలికొదిలేసి మళ్లీ ఓట్లను దండుకోవడానికి ప్రజాక్షేత్రానికి వస్తే తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజల దృష్టిని దారి మళ్ళించడానికే ఫోన్ టాపింగ్ జరిగిందంటూ రచ్చకెక్కడం హాస్యాస్పదమన్నారు.పరిపాలన చేతకాని కాంగ్రెస్ ను గెలిపించుకుందామా,రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామా అని ప్రశ్నించారు.మానుకోట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవితను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తరాల సంపత్,దండు శ్రీనివాస్,ఆనంద్,విజయ్ కుమార్,పాష అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు....

## కరీంనగర్ లో వినోద్ కుమార్ గెలుపు ఖాయం



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 08(అక్షరం న్యూస్):

పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ గెలుపు ఖాయమని మంగళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం నరేష్ ధీమ వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి, కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో మభ్యపెడుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం దేవుళ్ళ పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ తోనే మళ్లీ ప్రజలందరికీ సమన్యాయం దక్కుతుందని, తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. పార్లమెంట్ లో బి ఆర్ ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణ అభివృద్ధిపై మాట్లాడతారని, దానికి కరీంనగర్ నుండి ఎంపీగా వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈనెల 13న కారు గుర్తుపై ఓటు వేసి వినోద్ కుమార్ కు భారీ మెజార్టీ అందించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ని గెలిపిస్తే ఖమ్మం జిల్లా అభివృద్ధి చెందుతుంది...

**కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం..బిజెపి తల్లాడ నాయకులు**



ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థి తాండ వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తల్లాడ పట్టణంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ బిజెపి అభ్యర్థి తాంఢ్ర వినోద రావు ని గెలిపించాలని దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి రావాలని ఆ గెలుపులో మన ఖమ్మం కూడా ఉండాలని మన ప్రాంత వాసుడైన స్థానికుడైన ప్రజాసేవకుడైన తాండ వినోద రావు ని గెలిపించాలని దేశాభివృద్ధి జరగాలంటే ప్రపంచ యవ్వనికలో భారతదేశం ముందుండాలంటే మన ప్రధాని అభ్యర్థి తాండ వినోద రావు కి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, చల్లా నరేష్, చల్లా వెంకటి, పెరిక కిరణ్, తమ్మిశెట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాక్షిగాన్యాయ పోరాటం

- కడియం శ్రీహరి సార్..న్యాయం చేయండి
- బాధితురాలి కుటుంబం నిరసన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 8 : కడియం శ్రీహరి సార్.. మాకు న్యాయం చేయండి అంటూ బాధిత కుటుంబం అంబేద్కర్ విగ్రహం ఎదుట వేడుకున్న సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది,వివరాల ప్రకారం ప్లాటు ఇస్తానని నమ్మబలికి ఓ అమాయక మహిళ నుండి రూ. 8 లక్షలు తీసుకొని నాలుగేళ్లుగా ప్లాటు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనుచరుడి వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్ గా మారింది. వివరాల్లోకి వెళితే.. జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి, కడియం శ్రీహరి అనుచరుడుగా పేరు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నాడు. పంచాయతీల నిర్వాణ పేరుతో పెద్ద మనిషిగా చలామణి అవుతూ, గొడవ పడిన వారి నుండి డిపాజిట్లు పెట్టించి, వాటిని కాజేయడమే కాకుండా, అమాయక ప్రజలకు ప్లాట్లు, భూములు ఇప్పిస్తానని,పైరవీలు చేస్తానని నమ్మించి మోసం చేయడంలో ఇతను దిట్ట. ఇప్పటికే అనేకమంది ఇతని బారిన పడి మోసపోయిన వారు ఉన్నారు, గ్రామానికి చెందిన పేర్నె పుష్ప అనే మహిళ నుండి రూ. 8 లక్షలకు పైగా తీసుకొని భూమి ఇవ్వకుండా, డబ్బులూ ఇవ్వకుండా నిరాకరించాడు. దానికి తోడు ఓ ఇద్దరిని జత చేసుకొని సదరు మహిళలకు లిటిగేషన్ ఉన్న భూమిని అంటగట్టే ప్రయత్నం చేశాడు. ఆ భూమి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఈ మోసగాడి బండారం బయటపడింది. దీంతో బాధితురాలు న్యాయం కోసం కుటుంబ సభ్యులతో కలిసి స్థానికులను ఆశ్రయించింది. స్థానికులు పలుమార్లు అతని పిలిచి డబ్బులు ఇవ్వాల్సిందిగా అడిగారు. స్పందన లేకపోవడంతో ఇంటికి వెళ్లి నిలదీశారు. వారికి బదులిస్తూ డబ్బులు ఇవ్వలేను.. మీ దిక్కున చోట చెప్పుకోండి.. నా వెనుక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉన్నారు, నన్ను డబ్బులు అడిగితే జైల్లో పెట్టిస్తాను, మీరు ఏం చేస్తారో చేసుకోండి', అంటూ హుకుం జారీ చేయడమే కాకుండా వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన పెద్ద మనుషులను కూడా నిరాకరించి చర్చలకు రాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. దీంతో బాధితురాలు కుటుంబ సభ్యులు తొలుత గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఆ తరువాత అంబేద్కర్ విగ్రహం సాక్షిగా నిరసన చేపట్టి నాకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పుడు ఈ వీడియోలు అన్ని సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. కడియం శ్రీహరి తమకు న్యాయం చేయాలని బాధితులు రోడ్డుపై అంబేద్కర్ విగ్రహం దగ్గర కడియం శ్రీహరిని వేడుకోవడం అందరిని కలిచివేసింది కడియం స్పందించి బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు,కుల సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. చూడాలి మరి బాధితురాలికి ఎమ్మెల్యే స్పందించి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్ష చేపించాలి

–రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి.

పెద్దపల్లి/ కమాన్పూర్/ మే 8/ అక్షరం న్యూస్: బుధవారం మండల పరిధిలోని పెంచికల్ పెట్ గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ పిల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ నేల యొక్క భూసారాన్ని తెలుసుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి అని, తద్వారా ఎరువుల వాడకంలో అనవసర ఖర్చులు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అధిక మరియు సుస్థిర దిగుబడులు పొందవచ్చని, భూసార పరీక్షలు చేయడం ద్వారా భూమిలోని పోషకాల పరిమాణం, చౌడు, సున్నం శాతాన్ని గుర్తించవచ్చని, రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంకి పంపించినట్లయితే రైతులకు భూసార పరీక్ష చేసి భుఆరోగ్య పత్రాలు అందజేస్తామని ఆయన తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానంలో ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే 8001804016 నెంబర్ కి కాల్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కేవికే సిబ్బంది రుద్రా వినాయక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.26

## అంబేద్కర్ నగర్ గ్రామం నుండి బిజెపిలో పలువురు చేరిక...



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచ్చిన తాంఢ్ర వినోద్ రావు తనయుడు వినీత్ రావు

ఖమ్మం/ తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో అంబేద్కర్ నగర్ గ్రామం నుండి పలు కుటుంబాలు

భారతీయ జనతా పార్టీలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలోబుధవారం బిజెపి లో చేరారు. ఖమ్మంలోని ఖమ్మం పార్లమెంటరీ కార్యాలయము నందు పార్లమెంటు అభ్యర్థి తాంఢ్ర వినోద రావు తనయుడు తాంఢ్ర వినీత్ రావు జిల్లా ఉపాధ్యక్షుడు గుత్త వెంకటేశ్వరరావు తల్లాడ మండలం లోని అంబేద్కర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వరపర్ల రామారావు దొడ్డ ప్రభాకర్ కోపల రాజారావు జినుగు కిరణ్ తంబల ఆశీర్వాదం లకు వినీత్ రావు కి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు పరిధిలో రోజురోజుకు పార్టీ దినదినాభివృద్ధి చెందుతూ గెలుపు దిశలో పయనిస్తుందని ఖమ్మం ఖిలాపై మన కాషాయపు జెండా ఎగురువేయడం ఖాయం అనిపిస్తుందని రోజు రోజుకి వేలాదిమంది గ్రామీణ ప్రాంతాల నుంచి పార్టీలో చేరుతున్నారని సర్పంచులు ప్రజా ప్రతినిధులు ప్రజలు యువత స్వచ్ఛందంగా పార్టీలో జాయిన్ అవుతున్నారని భారత పార్లమెంటులో మరల నరేంద్ర మోడీ ఏ ప్రధానమంత్రి అవుతారని ఖమ్మం కూడా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఆలోచనతో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ప్రజా నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరి వినోద రావు గెలవాలని వారి గెలుపు కోసం మేమంతా కృషి చేస్తామని చెప్పడాన్ని బట్టి చూస్తుంటే ఖమ్మం జిల్లాలో కమలం వికసించడం ఖాయం అయిపోయిందనిపిస్తుంది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా ఉపాధ్యక్షులు గుత్త వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ మయంగా మారిన జవహర్ నగర్

**కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది...కాంగ్రెస్ అంటేనే కరప్టెడ్...**

**కాంగ్రెస్ అంటేనే ప్రజలను కష్టాలలోకి నెట్టివేయడం అని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు**



జవహర్నగర్,అక్షరంన్యూస్ : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన రహదారిలో భారీ ర్యాలీ నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. పాల్గొన్న మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు గ్యారెంటీలను చెప్పి అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ఐదు నెలలు గడుస్తున్నా హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతూ పార్లమెంటు ఎన్నికలలో మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఏ మొహం పెట్టుకుని అడుగుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జవహర్ నగర్ ను అనేక అభివృద్ధి పనులు జరిగాయని, మల్లారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ప్రధాన రహదారి,కాలనీలలోని సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,కరెంటు, ఇంటింటికి నల్లా కలెక్షన్లు,పింఛన్లు,పేద ప్రజలకు ఇండ్లకు పట్టాలు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. కావున అభివృద్ధి చేశాం ఓటు అడుగే హక్కు కూడా మాకే ఉందని,

ఈసారి కూడా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అందులో భాగంగానే మన మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించాలని మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మేడ్చల్ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, మాజీ మేయర్, కార్పొరేటర్ మేకల కావ్య, మేక లలిత యాదవ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, యువజన అధ్యక్షులు భార్గవ్, పండకింది ప్రసాద్ గౌడ్, ఉద్యమకారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 08(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ క్రాస్ రోడ్ వద్ద లారీ ఢీకొని స్కూటీ పై వెళ్తున్న మోరె బుచ్చయ్య (55) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన మోరె బుచ్చయ్య బుధవారం సాయంత్రం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి గ్రామానికి తిరిగి వస్తున్నాడు. క్రాస్ రోడ్ వద్దకు రాగానే ఎదురుగా హుస్నాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న 108 అత్యవసర వైద్య సిబ్బంది అక్కడకు చేరుకుని మృతిచెందినట్లు నిర్ధారించారు. కాగా ఘటన స్థలానికి చేరుకున్న ములుకనూరు, వంగర ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

# అందరం కలిసి అభివృద్ధికి మారుపేరుగా నిలుద్దాం

- పార్లమెంటు ఎన్నికల్లో వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం.
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే8/ అక్షరం న్యూస్: అందరం కలిసి అభివృద్ధికి మారుపేరుగా నిలుద్దామని అలాగే పార్లమెంటు ఎన్నికల్లో వంశీకృష్ణను భారి మెజారిటీతో గెలిపించుకుందామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు మండలంలోని పిల్లిపల్లెలో గల ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఇనుగంటి రామారావు, పీట్ల గోపాల్, మల్క రామస్వామి, దేవీ లక్ష్మీ నరసయ్య మరియు సుమారుగా 600 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి మంత్రి శ్రీధర్ బాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని, అలాగే కొందరు వ్యక్తులు పనిగట్టుకొని విమర్శలకు దిగుతున్నారని వారిని పట్టించుకోవద్దు అని, నేను ఎప్పుడూ హత్య రాజకీయాలకు తావు ఇవ్వలేదని, నియోజకవర్గ అభివృద్ధే నా మంత్రమని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు దరతో పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హయాంలో నాసిరకం పనులు జరిగాయని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అలాగే పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,మండల కాంగ్రెస్ అద్యక్షుడు వైనాల రాజు, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎనగంటి బాస్కర్ రావు, కోలేటి మారుతి, మల్యాల రామచంద్రం గౌడ్, బయ్యపు మనోహర్ రెడ్డి, రఫీ, గడప కృష్ణమూర్తి, కుందారపు బాపు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేందర్

ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేందర్ రెడ్డి సూచించారు. విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాల భాగంగా బుధవారం తల్లాడ సబ్ డివిజన్ ఆఫీస్ నందు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లల్లో బట్టలు ఆరవేసేందుకు జిఐ వైర్ ను వాడి, వాటిపై తడి బట్టలను వేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి, అలా కాకుండా ప్లాస్టిక్ తాడును వాడవల్సిందిగావివరించారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరిగిన మీ దగ్గరలో ఉన్నటువంటి విద్యుత్ ఆఫీసులకు సమాచారం అందించాలని తెలిపారు. రైతులు, వినియోగదారులు ట్రాన్స్ఫార్మర్ల వద్ద సొంతంగా ఎటువంటి మరమ్మత్తులు చేయకూడదు. విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ మాన్ మరియు జూనియర్ లైన్ మాన్ లైన్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. ప్రతి లైన్ మాన్ తప్పనిసరిగా ఇండక్షన్ టెస్టర్లు, ఎర్త్ రాడ్లు మరియు హెల్మెట్లను లైన్లో పనిచేస్తున్నప్పుడు విధిగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది అందరికీ ఇండక్షన్ టెస్టర్, హెల్మెట్ మరియు ఎర్త్ రాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అందరూ సిబ్బందితో విద్యుత్ ప్రమాదరహిత సబ్ డివిజన్ గా కావాలని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సమావేశంలో డివిజనల్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ హీరా లాల్, తల్లాడా ఏడి ఈ ఖాదర్ బాబా, పెనుబల్లి ఏడిఈ యాదగిరి, పెనుబల్లి %ండ% తల్లాడ సబ్ డివిజన్ ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ లో చేరిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బొజ్జపల్లి సుభాష్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 8 :

నియోజకవర్గ కార్యాలయంలో రఘునాథపల్లి మండలంలో ని కంచనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బిజెపి మండల అద్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ సమక్షంలో బుధవారం

పార్టీలో చేరారు, ఈ సందర్భంగా బొజ్జపల్లి సుభాష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని బిజెపి ఖాతాలోకి వస్తుందన్నారు, పార్టీలో చేరిన వారు నీలారపు సంపత్ యాదవ్, మేకల ఐలయ్య, పనికర కుమార్, నవీన్, కవడగాని మనోజ్, జిట్టబోయిన రాజు, వంగా పల్లి రాజు, ముత్యాల, వెంకటేష్, ఇల్లందు ఎల్ల గౌడ్, ఇల్లందు సంజయ్, కవాటి ప్రదీప్, ఉన్నారుఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొరంటల బలరాములు, అసెంబ్లీ కన్వీనర్ అయిలోని అంజిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కావటి ముత్యాల యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఉపేందర్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ రుణం తీర్చుకునే సమయమిదే..

- నిజానికి - అబద్దానికి మధ్య పోరులో నాదే విజయం..
- రైతు బిడ్డ గెలుపు బాధ్యత అందరిది...
- నా గెలుపుతోనే మళ్లీ జిల్లా కళకళ ...
- మళ్లీ గెలిస్తే పార్లమెంట్ లో గర్జిస్తా..
- కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం...
- కరోన లో ఎంతో సేవ చేసి భరోసా ఇచ్చా..
- కేసీఆర్ కావాలా? .. కరవు కారక కాంగ్రెస్ కావాలా?
- కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి బూత్, ఆత్మీయ సమావేశాల్లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం/ తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

ఎంతో అభివృద్ధి చేసిన కేసీఆర్ రుణం తీర్చుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థినైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి మద్దతుగా నిలవాలని ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, బోనకల్, నాగులవంచ తదితర ప్రాంతాల్లో బుధవారం జరిగిన బూత్, ఆత్మీయ సమావేశాల్లో నామ మాట్లాడారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,నిశ్శబ్ద విప్లవాన్ని ప్రజలు ఛేదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ప్రతి క్షణం ఈ జిల్లా ప్రజల బాగు కోసం పరితపించే రైతు బిడ్డను గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పేర్కొన్నారు.

ఖమ్మం జిల్లా మళ్లీ అన్నింటా పచ్చగా కళకళ లాడాలంటే తాను గెలవాలన్నారు. నిజానికి – అబద్దానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో విజయం తనదేనని అన్నారు. తాను గెలిస్తే కాంగ్రెస్ హామీల అమలుకు కొట్లాడతానని అన్నారు.రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. మళ్లీ గెలిపిస్తే ఖమ్మం జిల్లా ప్రజల గొంతుకనై పార్లమెంట్ లో ఖమ్మం గడ్డ కోసం పోరాడతానని చెప్పారు.

కరోన సమయంలో ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకెంతో సేవ చేశానని, కరోన బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి, వారిని కలిసి బతుకు భరోసా ఇవ్వడమే కాకుండా 5 జిల్లాల్లో పెద్ద ఎత్తున శానిటైజర్, మాస్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున భోజనాలు పెట్టి, పేదలను అదుకున్నామని చెప్పారు.తెలంగాణపై కుట్రలను తిప్పికొట్టాలంటే పార్లమెంట్ లో బీఆర్ఎస్ ఎంపీలుండాలని అన్నారు.

ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఎవరికి ఓటు వేస్తే ప్రయోజనం ఉంటుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రంగుల సినిమా చూపించి, అధికారంలోకి వచ్చిన ఈ 5 నెలల్లో కాంగ్రెస్ గురించి పూర్తిగా ప్రజలకు అర్ధమైందన్నారు. అందుకే ఎన్నికల్లో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రైతుల పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుందని అన్నారు. ఇంత వరకు రైతు బంధు పూర్తిగా పడలేదని అన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ జేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కేసీఆర్ కావాలో ....కరవు తెచ్చిన కాంగ్రెస్

కావాలో తేల్చుకోవాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జిల్లా భవిష్యత్ ను, ప్రజల తలరాతను మార్చే ఎన్నికలని అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి, ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ ను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలన్నారు. తెలంగాణా , జిల్లా ప్రయోజనాలు నెరవేరాల%శీ%టే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు.

ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజ్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పార్టీల మధ్య కాదు.. దేశం కోసం జరుగుతున్న ఎన్నిక..

- ఈ దేశంలో బిజెపి, మోదీ ప్రభుత్వం విద్వేషాన్ని రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుంది..
- ఇండియా కూటమి అభ్యర్థి రఘురామిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..
- వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా మే 8 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అధ్యక్షతన ఖమ్మం వామపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహయం రఘురాం రెడ్డి విజయం కోసం మద్దతుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిలపక్షాల నాయకులతో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.....ఇప్పుడు జరగనున్న ఎన్నికలు పార్టీల

మధ్య కాదు దేశం కోసం జరుగుతున్న ఎన్నిక..

ఈ దేశంలో బిజెపి, మోదీ ప్రభుత్వం విద్వేషాన్ని రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నియంత పరిపాలన ఖతం చేసింది కాంగ్రెస్ పార్టీ రేపు దేశంలో మోడీని కూడా ఇండియా కూటమి తరిమి కొడుతుందని ఈ దేశంలో ఇండియా కూడా అధికారంలోకి వస్తుందని అన్నారునరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ పదేళ్ల కాలంలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఒక్క మతం పేరుతోనే రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని పక్కనపెట్టి దేశాన్ని 100 ఏళ్ళు వెనక్కి నెట్టిన ఈ ప్రభుత్వాన్ని ఇండియా కూటమితో బుద్ధి చెప్పి అధికారంలోకి వస్తామని అన్నారుతెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంటు సీట్లు సాధించి ఇటు బీఆర్ఎస్ కు బిజెపి కు గుణపాఠం చెప్తావని అన్నారు.టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ....

ఈ దేశంలో మోడీ పరిపాలన దేశాన్ని లూటీ చేస్తూ సంస్థలన్నీ నెరవేర్యం చేస్తూ పరిపాలన సాగిస్తుందినరేంద్ర మోడీ నేటికీ 10 ఏళ్లకాలం అవుతున్న గాని ఏ ఒక్క ప్రాజెక్టు కానీ ఐఏఎంలు ఐఐటీలు ఏ ఒక్కటి కూడా స్థాపించకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో సాధించిన అన్ని ఈరోజు వారు అధికారులకు వచ్చి పరిపాలన సాగిస్తున్నారు

నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఈ డి సి బి ఐ సి ఐ డి లను ఉపయోగించి దాదాపుగా 4000 మందిని జైలుపాలు చేసి నియంత పరిపాలన సాగిస్తుంది ప్రజాస్వామ్యాన్ని కూలీ చేస్తుంది చేస్తూ రాముడు పేరుపై రాజకీయాలు చేస్తూ నియంత పరిపాలన కొనసాగిస్తున్న ఈ నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఇండియా కూటమితో బుద్ధి చెప్తామని అన్నారుఈ దేశంలో 55 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలను స్థాపించండి ఈ దేశంలో గుండు సూది కూడా దొరకని పరిస్థితుల్లో బ్రిటిష్ ప్రభుత్వం ఈ దేశాన్ని వదిలిపెట్టి వెళ్తే స్వాతంత్రం వచ్చే నాటికి ప్రాజెక్టులు కరెంటు రోడ్లు ఆర్మీ ఎయిర్ ఫోర్స్ నేవీ అంతరిక్ష పరిశోధన కేంద్రాలు అనేక రకాలైనవన్నీ కాంగ్రెస్ పార్టీ స్థాపించితే ఈరోజు ఈ 10 ఏళ్లలో ఏ ఒక్కటి కూడా చేయకుండా ఒక వందే భారత రైలు సాధించే మేం ఏదో గొప్పలు చేశామని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇండియా కూటంతో ఖచ్చితంగా బుద్ధి చెప్తామని పత్రిక మిత్రుల సమావేశంలో తెలియజేశారు.

సిపిఎం నాయకులు వీరభద్రం మాట్లాడుతూ....

ఈ దేశంలో నియంత పరిపాలన పోవడం కోసం కాంగ్రెస్ పార్టీతో ఇండియా కోటముగా జతకట్టే మా మద్దతుని కాంగ్రెస్ పార్టీకి ఇస్తూ ఎక్కడ రామసహాయం రఘురాం రెడ్డి ని గెలిపించడంతోపాటు దేశవ్యాప్తంగా మా పార్టీ ఇండియా కూటమిలో పనిచేస్తుంది అని అన్నారు.నియంత పరిపాలన చేస్తున్న మోదీ బిజెపి ప్రభుత్వాన్ని దించడమే లక్ష్యంగా మద్దతు తెలిపామని తెలియజేశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ్ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం ఇండియా కోసం జతకట్టిన సిపిఎం సిపిఐ మిత్రులకు నా ప్రత్యేకమైన అభినందనలు ఈ దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనకు చరమగీతం పాడాలని మాతో జతకట్టిన మిత్రులందరికీ కలుపుకొని ఇండియాలో ఇండియా కూటమి అధికారంలోకి తీసుకువచ్చి ప్రజారాజక పాలన అందిస్తామని ఈ మోసపూరిత మోడీ మాయలో పడి ప్రజలు అభాష్పాలు కాకూడదని ప్రజాసేవ కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు భారత్ భారత్ గూడ న్యాయాత్ర చేపట్టి ప్రజా సమస్యలను తెలుసుకుని మరల న్యాయ జోడో యాత్ర చేపట్టి ఈశాన్య రాష్ట్రాల నుంచి ముంబై వరకు పాదయాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని పాంచ్ న్యాయం గ్యారెంటీ తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడే విధమైన అన్ని సంక్షేమాలను దాంట్లో చేర్చే ప్రజలకు అందిస్తారని ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

### సిపిఐ నాయకులు ఎర్రబాబు మాట్లాడుతూ.....

నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అమిత్ షా నరేంద్ర మోడీ తప్పితే ఈ దేశంలో పరిపాలన మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు అందరినీ నోరులు మోహించి నియంత పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగడుతూ ఇండియా కూటమి అలయన్స్ లో భాగంగా కంభం పార్లమెంటు అభ్యర్థి రామ్ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నాగ సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కట్ల రంగారావు, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు కొనిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరు సీతారాములు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్, సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, వైరా నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, రాంపూడి రోషయ్య, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, సిరిపురం ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు, వైరా మండల బీసీ సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ గంగారావు, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), గొల్లపూడి కృష్ణారావు, మోరంపూడి బాబు,తోట నాగేశ్వరరావు, సుంకర సుధాకర్, యామాల గోపాలరావు, మిట్టపల్లి రాఘవరావు, టెంట్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం



మద్నూర్ / మే 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా ఉత్సాహంగా కొనసాగుతుంది. బుధవారం రోజున ఉమ్మడి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ క్రియశ్రేణులు గ్రామ గ్రామాన వాడ వాడ ఇంటింటింకి ఉపాధి హామీ పనులు నిర్వహించే గ్రామ చెరువుల వద్ద వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, గత కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయా పట్టాలు, సబ్సిడీ లోన్లు, సబ్సిడీ వ్యవసాయా పనిముట్లు, కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాలకు 100 రోజుల ఉపాధి హామీ పనులు ప్రారంభం చేసిన విధానం ను ఓటర్లను అవగానా కల్పించి మే13న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించి పార్లమెంట్ కు సాగ పంపాలని కోరారు. మద్నూర్ మండలలోని ఆయా గ్రామాలలో పార్టీ మండల అధ్యక్షుడు సాయిలు , మాజీ జడ్పీటీసి సాహెబ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, రామ్ పటేల్, ఆధ్వర్యంలో సుల్తాన్ పెట్, మెనూర్, ఆయా గ్రామాలలో స్థానిక నాయకుల సహాకారం తో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి కోసం భాగస్వామ్యం కావాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత్ రావు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ గెలుపు కోసం పగలు అనక రాత్రి అనక గ్రామాలలో మండు ఎండలాల్లో ప్రచారా బాధ్యతలు నిర్వహిస్తున్న గ్రామ ప్రజలకు భరోసా కల్పిస్తూ నేనున్నా అని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో అత్యధిక మెజారిటీ ఓట్లు వచ్చేవిధంగా స్థానిక క్రియశిలా నాయకుల సహాకారం తో దిశ నిర్దేషాలు అందిస్తూ ప్రచారా బాధ్యతలు సురేష్ షేట్కార్ విజయం కోసం కృషి చేయడం జరుగుతుంది. గ్రామాలలో కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మంచి స్పందన ప్రజల నుండి రావడం జరుగుతుంది. ముఖ్యంగా ప్రజలకు హామీలు అమలు పరుస్తున్న విధానం చూసి ప్రజలు అటు నిరోద్యోగ యువత కాంగ్రెస్ పార్టీతోనే మా కళలు సహాకారం కావడం జరుగుతుందని దృఢ నమ్మకం తో ఆత్మవిశ్వసం తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు మా మద్దతు ఎల్లవేళలా ఉంటదని ప్రజటించడం జరుగుతుంది. ఎన్నికల ఫలితాలలో జహీరాబాద్ ఎంపీ గా సురేష్ షేట్కార్ బాద్షా కావడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామాల కార్యకర్తలు సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, గంగారాం (మారేపల్లి ), సురేష్ జుబ్రే, శ్రీనివాస్ గౌడ్, అశోక్ పటేల్, రైస్ ఖాన్, మీరాజ్, సాయి బాబా, అబ్బు, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పన చేయాలి...

- ఎన్నికల సజావుగా సాగేలా చూడాలి...
- అధికారులకు సూచించిన..
- తల్లాడ ఎంపీడీవో మిట్టకోల చంద్రమౌళి
- ఉచిత రవాణా పోస్టర్లను ఆవిష్కరణ..



ఖమ్మం /తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మిట్టకోల చంద్రమౌళి ఆధ్వర్యంలో లోక్ సభ ఎన్నికల సందర్భంగా బుధవారం మే 13 న పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయవలసిన కనీస సదుపాయాల నిమిత్తం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, కనీస సదుపాయాలు టెంట్, కుర్చీలు, త్రాగు నీరు, కూలర్లు, ఇతర సదుపాయాల ఏర్పాట్ల గురించి వివరించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి కలెక్టర్ %ూ% జిల్లా ఎన్నికల అధికారి గా పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేయవలసిన కనీస వసతుల నిమిత్తం విడుదల చేసిన నిధులను ఒక్కో పోలింగ్ కేంద్రానికి 2000/- చొప్పున మొత్తం 57 పోలింగ్ కేంద్రాలకు 114000/- రూపాయలను కార్యదర్శులకు అందజేశారు. తదనంతరం వికలాంగులకు,

వయో వృద్దులకు ఉచిత రవాణా సౌకర్యం నిమిత్తం ఆటోలు ఏర్పాటు చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం ఉచిత రవాణా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి , మండల వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ , ఎంఈఓ యన్. దామోదర్ ప్రసాద్ , ఏపీవో విహెచ్. కోటయ్య సిపిఎం, పంచాయితీ కార్యదర్శుల, ఉపాధి హామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది. %ూ% మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల్లో ఆందోళన వద్దు... అండగా ఉంటాం ఎమ్మెల్యే విజయ్



కాల్వశ్రీరాంపూర్,పెద్దపల్లి మే 8 అక్షరం న్యూస్: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చేయవద్దని, ధైర్యంగా ఉండాలని, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో బుధవారం రోజున ఉదయం మండలంలోని పరిసర ప్రాంతాల ఐకేపీ మరియు సింగిల్ విండో కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మంగళవారం కురిసిన అకాల వర్షానికి రైతుల వడ్లు తడిచి పోవడంతో రైతన్నల ఇబ్బందులు మరియు మామిడి తోటల సమస్యలను పరిశీలించడం జరిగింది. సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు మరియు పండ్ల తోట రైతులకు ఇబ్బందులు లేకుండా వారి పంట నష్టాన్ని నమోదు చేసుకొని నష్ట పరిహారం అందించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనీ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు నామమాత్రంగా వచ్చి పంట నష్టాన్ని చూసి పోయే విధంగా కాకుండా క్షేత్రస్థాయిలో మా నాయకులతో కలిసి తిరిగి పంట నష్టాన్ని పరిశీలించడం జరుగుతుంది అని అలాగే మామిడి తోటలు మరియు ఐకేపీ, సింగిల్ విండో కేంద్రాలను పరిశీలించి నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులతో మరియు పండ్ల తోటలకు సంబందించి జిల్లా అధికారి జ్యోతి మాట్లాడి పూర్తి స్థాయిలో పరిశీలించి నియోజకవర్గంలో నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ఉండాలని పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేణ సదయ్య, మాదాసి సతీష్ , పులి ఇంద్రకరణ్ రెడ్డి, సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ఎనగంటి రవి, అల్లం దేవేందర్ యాదవ్ , బంగారి రమేష్,రానవేన శ్రీనివాస్, ఆషాడపు సురేష్, రానవేన క్రాంతి కుమార్, సోన్నాయి టెంకం ప్రేమ్ సాగర్, తుల మనోహర్రావు, తాండ్ర సురేష్, సబ్బని రాజమల్లు, చదువు రామచంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మోదీది అరాచక పాలన...

- బీజేపీ కి ఓటేస్తే మన పిల్లలకు భవిష్యత్తు ఉండదు ...
- ఏఎస్సార్ ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి
- రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు..



ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న మోదీ అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి విమర్శించారు. బుధవారం నగరంలోని శ్రీశ్రీ హెూటల్ లో జరిగిన ఏఎస్ఆర్ వృక్షం ఇన్ఫ్రా డెవలపర్స్ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి హాజరై ప్రసంగించారు. ఈసారి కేంద్రంలో కాంగ్రెస్ వస్తే.. హిందువుల తాళిబొట్లు తీసి ముస్లింలకు ఇస్తారని దిగజారిన వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొడుతూ.. దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని తెలిపారు.

రాజ్యాంగం మారుస్తారంట..అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే.. పరిపాలన దిక్సూచిగా నిలిచే భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బీజేపీ చేస్తోందని, సామాన్యుడు బతకలేని దుస్థితిని తీసుకురాబోతోందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని, ఇక్కడ మన రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసేలా విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా సూర్యదేవర బాలకృష్ణ ను సన్మానించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్



ఖమ్మం/ వైరా మే 8 (అక్షరంన్యూస్)

వైరా మండలం,గండగలపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమితులైన హైకోర్టు న్యాయవాది సూర్యదేవర బాలకృష్ణ ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. గత రెండు దశాబ్దాలుగా హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న సూర్యదేవర బాలకృష్ణను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా నియమించారు. లీగల్ వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణను స్వగ్రామం వైరా మండలం గండగల పాడు గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బాలకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవలందించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపూడి రోశయ్య, శీలం వెంకట నర్సిరెడ్డి, నాగ సీతారాములు,పట్టణ అధ్యక్షులు సీతారాములు, కౌన్సిలర్ నందిని, కర్నాటి హనుమంతరావు, కట్ల సంతోష్, మచ్చ వెంకటేశ్వరరావు, పొదిలి హరినాథ్,మట్టూరి కృష్ణారావు,జానీ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వరంగల్ పార్లమెంటు స్థానం బి ఆర్ఎస్ ఖాతాలోకి

**క్లస్టర్ ఇంచార్జ్ గూడ కిరణ్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మే 8: ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లోవరంగల్ ఎంపీ ఎంపీ స్థానం బి ఆర్ఎస్ ఖాతాలోకేనని రఘునాథపల్లి బీఆర్ఎస్ ఇంచార్జి గూడ కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల విశ్వాసంతో ఉన్నారని, తమ ప్రచారానికి ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ప్రజల స్పందన చూస్తుంటే కచ్చితంగా లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని తెలుస్తుందన్నారు, మండలంలో ఎక్కడికి వెళ్లినా బిఆర్ ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ధ్యావర యాకయ్య, మల్కాపురం అన్వేష్ గౌడ్, ఇమ్మడిశెట్టి రఘు, జికేఆర్, మహమ్మద్ అక్రం, కడారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన బాలికలను సన్మానించిన మాజీ ఎంపీపీ



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపెల్లి జిల్లా మే 8 అక్షరం న్యూస్:మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన నలుగురు బాలికలు జాతీయస్థాయిలో గోవాలో జరిగే కరాటే పోటీలకు ఎంపిక కావడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోపగాని గౌడ్ ఆ బాలికలను సన్మానించి మీరు భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకోవాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారి వెంట మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలికల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గీసా రాజు జన్మదిన వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 8 అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన గీసా రాజు జన్మదిన వేడుకలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మరియు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలను పెద్దపల్లి జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బి. ఆర్. ఎస్. పార్టీ జడ్పీటీసి



మద్నూర్ /మే 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ ఉమ్మడి మండలాల జడ్పీటీసీ నామె వార్ అనిత కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో చేరడం జరిగింది. బుధవారం రోజున బి. ఆర్. ఎస్. పార్టీ జడ్పీటీసి అనిత కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందిస్తున్న ప్రజా పాలనకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. జహిరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ముందు బి. ఆర్. ఎస్. పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం తో కాంగ్రెస్ పార్టీ బలోపేతం తో పాటు ఓట్ల శాతం ఘననీయంగా పెరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ విజయం సునయసంగా సాధించడం జరుగుతుందని ఉమ్మడి మండలాల ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. జడ్పీటీసి అనిత తో పాటు ధన్నూర్ గ్రామ బి. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు దేవిదాస్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కాంతారావు సమక్షంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, జహిరాబాద్ సెగ్మెంట్ కోఆర్డినేటర్ సాయి పటేల్, సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినయోగించుకున్న తహసీల్దార్ ముజీబ్




మద్నూర్ / మే 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. బుధవారం రోజున తహసీల్ కార్యాలయంలో పోలేట్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ను వేయడం జరిగింది. తహసీల్దార్ ముజీబ్ మాట్లాడుతూ 18 ఏళ్ళు నిండిన ఓటు హక్కు కల్గిన వారు ఎన్నికల్లో తమ అమూల్యమైనా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజా ఆయుధం కలిగిన ఓటును ఉపయోగంలోకి తీసుకోరావాలని కోరారు. మద్నూర్ తహసీల్ కార్యాలంలో తేది 04 నుండి నేటి చివరి రోజు నేటి వరకు 706 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయడం జరిగిందని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటాం..

- కైకొండాయిగూడెం ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి
- కేంద్రంలో కాంగ్రెస్ రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించండి: ప్రసాద్ రెడ్డి




ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం: నాడు ఎన్నో త్యాగాలు చేసి, తెలంగాణ సాధనకు కృషి చేసిన పోరాట యోధులందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కైకొండాయిగూడెం వద్ద నిర్వహించిన ఉద్యమ యోధుల ఆత్మీయ సమ్మేళన%శీ%లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని అభయ మిచ్చారు.

### మీ సేవలు అమూల్యం: పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల పాత్ర ఎంతో కీలకమైందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని పల్లె పల్లెనా ప్రచారం చేయాలని, రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేవీ. కృష్ణా రావు, ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతల ఇళ్లకు వెళుతూ..సమావేశాలు నిర్వహిస్తూ..

- కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం..
- రేణుక చౌదరి తో ఆత్మీయ భేటీ, పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో సమ్మేళనం ..



ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం: కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం నగరంలో విస్తృత ప్రచారం చేశారు. అందులో భాగంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి నివాసానికి వెళ్లి.. మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రచార సరళి పై చర్చించారు. లివిశ్రాంత ఉద్యోగి ఇంట అల్పాహారం..రాధాకృష్ణ నగర్ లో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాందాస్ కృష్ణమూర్తి నివాసానికి రఘురాం రెడ్డి వెళ్లి.. ఆప్యాయంగా పలకరించారు. ఉదయం వారి ఇంట అల్పాహారం స్వీకరించారు. పులిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో. ఖమ్మం పౌర సమితి ఆత్మీయ సమ్మేళనానికి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై.. రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరితో కలిసి ప్రసంగించారు. సంఘం కార్యకలాపాలకు అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎర్నేని రామారావు, పౌరసమితి ఆహ్వాన సంఘం బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించి బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : ఎన్నికల నేపథ్యంలో ప్రజలు పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ ప్రభుత్వ పాఠశాల, డిస్కవరీ స్కూల్, హైదర్‌షాకోట్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా సానిటేషన్ పనులను చేపట్టడం జరుగుతుందని, ఈ మేరకు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు రామాంజులు, మల్లేష్, కృష్ణ, వెంకటేష్, సుభాష్, రాము సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మళ్ళీ గెలిస్తే ఇక ఎన్నికలు ఉండవ్..

- ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్
- అసమానతలు పెరిగిపోతున్నాయి..
- జస్టిస్ చంద్ర కుమార్



ఖమ్మం/తల్లాడ మే 8 (అక్షరంన్యూస్)

దేశంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ఇక ఎన్నికలు ఉండబోవని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్ అధ్యక్షతన ప్రస్తుత ఎన్నికలు – మన బాధ్యత అను అంశంపై జరిగిన సెమినార్ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతులను నాశనం చేయటం ప్రజాస్వామ్యము మరియు రాజ్యాంగ అంశాలను దుర్వినియోగం చేయటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజల చేత ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలను నిస్సిగుగా కూల్చిన ఘనత ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వంలో బిజెపి పార్టీకి ఉందన్నారు.

పిఎం కేర్స్ లోని అవినీతిని ప్రశ్నించడానికి వీలు లేకుండా సమాచార హక్కు చట్టం నుండి తొలగించారన్నారు. ఇంతవరకు విరాళా రూపంలో వచ్చిన 5416 కోట్ల రూపాయలను ఎక్కడ ఖర్చు పెట్టారో కూడా తెలియ చెప్పలేదన్నారు. 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అయినా మోడీ మాటలు నమ్మి జనం ఓట్లు వేసిన తర్వాత నట్టేట ముంచారన్నారు. పెద్ద నోట్ల రద్దు, రాఫెల్ కుంభకోణం, కరోనా సమయంలో పడ్డ ఇబ్బందులు, ఉద్దీపనల పేరుతో విడుదల చేసిన తొంబై లక్షల కోట్ల రూపాయలు, పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు, పడిపోయిన రూపాయి విలువ, గుర్తుంచుకొని ఓటు వేయాలన్నారు. బిజెపికి ఓటు వేస్తే రాబోయే రోజుల్లో సభలు సెమినార్లు పెట్టుకునే అవకాశం కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. బిజెపిని ఓడించాలి అంటే మరి ఎవరిని గెలిపించాలని అంశం ముందుకు వస్తుందని నేను ఎవరిని గెలిపించాలో మీకు చెప్పను కానీ మార్క్స్ ఫిక్సింగ్ చేసుకునే వాళ్ళని మాత్రం గెలిపించవద్దని ఆయన తెలియజేశారు.

### అసమానతలు పెరిగిపోతున్నాయి..

రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ

దేశంలో అసమానతలు గతంలో కంటే చాలా పెరిగిపోయాయి అన్నారు. చాలా కొద్దిమంది చేతుల్లో కొన్ని వేల బిలియన్ డాలర్లు నలుగుతున్నాయని, పేదవాళ్లు మాత్రం ఇంకా దారిద్ర రేఖ కు దిగుగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకపక్క నరేంద్ర మోడీ దేశంలో పేదరికం లేదంటూనే 80 కోట్ల మందికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారని ఇందులో ఏ మాట నమ్మాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. మోడీ దేశ ప్రధానిగా వైఫల్యం చెందటం ఆయన యొక్క కార్పొరేట్ మిత్రుల ఆకాంక్షలను తీర్చడానికి వారిని సంతృప్తి పరచడానికి మాత్రమే కృషి చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతుల ఆత్మహత్యల గురించి మోడీ ఒక్కసారి కూడా ఆలోచించలేదు అన్నారు. రైతు చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించారన్నారు. స్వామినాథన్ కమిషన్ ని ఎందుకు అమలు చేయలేదు చెప్పాల్సిన బాధ్యత ప్రధానమంత్రిపై ఉందన్నారు. అవినీతిలో బిజెపి కూరుకుపోయిందని సమాచార హక్కు చట్టాన్ని, లోక్ పాల్ మరియు లోకాయుక్త చట్టాలను, బలహీనపరచిందన్నారు. ఎన్నికల బాండ్ విషయంలో జరిగిన అవినీతి గురించి చెప్పనవసరం లేదన్నారు. ఎలక్ట్రోలార్ బాండ్స్ ద్వారా బిజెపి సింహ భాగం నిధులను సమకూర్చుకుందున్నారు.. భారత్ మాల ప్రాజెక్టులో గతంలో ఒక కిలోమీటర్కు 18.20 కోట్లుగా నిర్ణయిస్తే అది 20050 కోట్లకు చేరిందన్నారు. ఈ లెక్కన చూసుకుంటే 7.5 లక్షల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందన్నారు. మోడీ తన మిత్రుల కోసం రాఫెల్ వ్యవహారాన్ని కూడా అటకెక్కించారన్నారు . యూపీఏ 2 ప్రభుత్వంలో ఒప్పుకున్న ధర కంటే దాదాపు 41% ఎక్కువగా పెట్టి రిలయన్స్ కంపెనీ చేత రాఫెల్ విమానాలను కొనుగోలు చేశారన్నారు. బీజేపీ కి గతంలో వచ్చిన సీట్ల కంటే సగం సీట్లు కూడా ఇప్పుడు ఎన్నికలలో వచ్చే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇలియాస్, ప్రముఖ పిల్లల వైద్యులు వై నాగమణి , టిపిటిఎఫ్ నాయకులు ఎస్ విజయ్, యుటిఎఫ్ నాయకులు నాగమల్లేశ్వరరావు , సాదిక్ అహ్మద్, జైనుల్ పాషా, దేవి రెడ్డి విజయ్, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి : ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. బుధవారం లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ గండిపేట మండల కీలక నాయకుల సమావేశం కోకాపేటలోని పిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు బూత్ స్థాయిలో సమన్వయం చేసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ మహ్మద్ ఫహీమొద్దీన్ ఖురేషి, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, ఓం ప్రకాష్ రెడ్డి, సాయి రెడ్డి, కౌన్సిలర్లు శివారెడ్డి, విజయబాబు, దుర్గేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, నరేశ్ , మైలారం శ్రీనివాస్, ప్రవల్లిక కిరణ్, కాంగ్రెస్ పార్టీ గండిపేట మండల అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్, వేణు గౌడ్, యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ ప్రవళి కిరణ్ ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, చేవెళ్ల పార్లమెంట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపుఖాయమని నార్సింగి మున్సిపాలిటీ 9 వ వార్డు కౌన్సిలర్ ప్రవళిక కిరణ్ అన్నారు. బుధవారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి చెందాలి అంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : మణికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అర్జున్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని మణికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బహుజనులు, ఆదివాసీలు, మైనార్టీలు, దళితుల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో, చదువుకున్న వారిలో ఆదరణ పెరిగిందన్నారు. రాష్ట్రం కోసం యువకులు, నిరుద్యోగులు ఆత్మార్పణ చేసుకుంటే చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ రావాలని, ప్రధానిగా రాహుల్ గాంధీ చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు ఇష్టపడుతున్నారని వివరించారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి : కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను ఆదరిస్తుందని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం కౌన్సిలర్ ఉషారాణి స్థానికంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. దశాబ్దాల కాలం నాటి తెలంగాణ ప్రజల అకాంక్షలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కేంద్రంలో ఇచ్చిన అయిదు గ్యారెంటీలను పక్కగా అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 8/అక్షరం న్యూస్: లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటి జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రచారాన్ని ముమ్మ రం చేశారు బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ను ప్రజలకు వివరిస్తూ చెయ్యి గుర్తుకు ఓ టు వేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజారిటీతో గెలి పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్లా రెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజహర్ ఖాద్రి మాజీ కో ఆప్షన్ మెంబర్ రఫిక్ వార్డు ప్రెసిడెంట్ తుకారం సజ్జాద్ అలి ముషైత్ జమీల్ రాహుల్ ఆ దిల్ ఆసిఫ్ తబరేజ్ తదితరులు పాల్గొన్నా రు

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మనస్సు చూరగొన్నాం: కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీల అమలుకు శక్తివంఛన లేకుండా పని చేస్తుందని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని చురగోన్నట్లు వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, గత పదేళ్లుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పుల ఊబిలో దించి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. దీంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా మారిందని వివరించారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తే మరింత ప్రజా పథకాలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈనెల 13 వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపంచాలి : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అంకం శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 08/ అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ ఓటర్లను కోరారు. బుధవారం వెస్టండ్ కాలనీలో కాలనీ అధ్యక్షులు శాంతి కుమార్ తో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్,బీజేపీ పార్టీ నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు-ప్రభుత్వ విప్ అడ్లూరి



వెల్గటూర్/జగిత్యాల/ అక్షరం న్యూస్:-వెల్గటూర్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో బుధవారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడ్డం వంశీని పెద్దపెల్లి పార్లమెంటు ఎంపి గా భారీ మెజారిటీతోగెలిపించాలని,బి.ఆర్.ఎస్,బీజేపీ పార్టీ నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని,రాహుల్ గాంధీ గారు ఇచ్చిన పంచ న్యాయలను అమలు చేసి తీరుతామని,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి వంశి నీ గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిబి పటేల్ గెలుపు కోసం ప్రచార భాగంలో ప్రసన్నజిత్ కాలే



మద్నూర్ /మే 08 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ గెలుపు కోసం యువ నాయకులు ప్రచార బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. మద్నూర్ మండలం సోనాల గ్రామానికి చెందిన యువ బీజేపీ పార్టీ నాయకుడు ప్రసన్నజిత్ కాలే స్థానిక మండల నాయకుల సహకారం తో కమలం గుర్తుకు ఓటు వేసి బిబి పాటిల్ కు భారీ మెజారిటీతో గెల్పించాలని ఓటర్లను వేడుకోవడం జరుగుతుంది. ప్రచారంలో ప్రసన్నజిత్ కాలే, మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తుకారం తో పాటు మండల బీజేపీ పార్టీ క్రియ శిలా నాయకులు ఉన్నారు.

## బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఉపా ధ్యాయుడిని ఆదుకోండి

**ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్: సాయిబాబా**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మే 8/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని తె లంగాణ మోడల్ పాఠశాలలో విధులు ని ర్వహిస్తున్న హిందీ టీజీటీ కాలే శక్తిరాజ్ బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో గత సంవత్సర కా లంగా హైదరాబాద్ లోని యశోద నిమ్స్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఇప్పటి వరకు దాదాపు 50 లక్షలు ఖర్చు చేసుకొని క్యాన్సర్ ను జయించడానికి ధైర్యంగా పో రాడుతున్నాడని తమ దగ్గర ఉన్న డబ్బు లు వైద్యానికి ఖర్చు చేసి ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడని పాఠ శాల ప్రిన్సిపల్ సాయిబాబా తెలిపారు పాఠ శాలకు చెందిన ఒక మంచి ఉపాధ్యాయు డు ఆరోగ్యపరంగా తన దగ్గర ఉన్న డబ్బు లు ఖర్చు పెట్టుకుని వైద్యానికి డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న తరు ణంలో దాతల రూపంలో మనం చేసే సహా యం అతనికి అతని కుటుంబ సభ్యులకు ఎంతో ధైర్యాన్ని నింపుతుందని కావున ప్ర తి ఒక్కరూ అతని మంచితనాన్ని దృష్టిలో ఉంచుకొని తమకు తోచిన సహాయాన్ని అందించి అతనికి అతని కుటుంబ సభ్య లకు మేమున్నామనే ధైర్యాన్ని కల్పించి అ తనికి సహాయ పడగలరని కోరారు సహా యం చేయగల వ్యక్తులు ఫోన్ పే గూగుల్ పే 8978793338 కె శక్తి రాజ్ నెంబర్ కు తమ వంతు సహాయం అందించి ఆదుకో వాలని కోరారు

## పొన్నం ప్రభాకర్ ను కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్చార్జి కొండూరు గాంధీ




రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట మే 8 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి గౌ, శ్రీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కరీంనగర్ లోని తన నివాసంలో కరీంనగర్ పార్లమెంటు కో - ఇంచార్జి కొండూరి గాంధీ.కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి రానున్న రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టాలని,పేద ప్రజలకు అండగా ఉండాలని, ఒక ప్రకటనలో తెలియజేశారు

## అకాల వర్షాలకి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎంపీపీ

- **గుమ్లాపూర్ లో అకాల వర్షాలకి దెబ్బతిన్న పంటలని**
- **పరిశీలించి, రైతులకి భరోసా ఇచ్చిన ఎంపీపీ చిలుక రవీందర్**



చొప్పదండి /కరీంనగర్, మే 08 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో నిన్న కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన కూరగాయలు, పండ్ల తోటలు పడిపోయిన వరి పొలాల వ్యవసాయ క్షేత్రాలను ఎంపీపీ చిలుక రవీందర్ సందర్శించి,నష్టపోయిన కూరగాయల, పండ్లతోటల సాగు రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిన్న సాయంత్రం ప్రకృతి వైపరీత్యాల వలన అకాల వర్షం కురియడంతో ఈ గ్రామంలోని ఇరుగల మహేందర్ అనే యువరైతు ఒక ఎకరం భూమిలో సుమారు ఒక లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి కూరగాయలకు సంబంధించిన మునగతోట, టమాట తోటను సాగు చేస్తున్నాడు. నిన్నటి వర్షానికి ఏపుగా పెరిగి పంటకొచ్చిన మునగ చెట్లు పడిపోయాయి.మంచి కోత దశలో ఉన్న సుమారు 10 క్వింటాళ్ల మునగ కాయలు పాడైపోయాయి టమాట తోట కూడా చెడిపోయింది మంచి మార్కెట్ ధర ఉన్న ఈ సమయంలో ప్రకృతి వలన జరిగిన నష్టానికి రైతు కన్నీరు పెట్టుకోగా ఓదార్చి,ధైర్యాన్ని నింపుతూ మిగితా రైతులు సందెవేణి రాజమల్లు యాదవ్ తన 20 గుంటల భూమిలో సుమారు 50 వేలు పెట్టుబడి తో పూట పండ్లు కూరగాయలు టమాటా బెండకాయలు అంతర పంటగా మొక్కజొన్న సాగు చేసిన పంట నష్టపోవడంతో రైతు దిగ్భ్రాంతి చెందినాడు. మరో రైతు పెద్దెల్లి పోచయ్య తన ఎకరం నర వరి పొలం మొత్తం నేలమట్టం అవడంతో రైతు కన్నీరు పెడుతే ఓదార్చి ఆరుగాలం కష్టనష్టాలకు ఓర్చి ఎండనక వాడనక కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ఇలా ప్రకృతి వైపరీత్యం వల్ల కురిసిన వాన కు జరిగిన నష్టాన్ని వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ శాఖ అయిన ఉద్యానవన శాఖ వారికి సమాచారం అందించి నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని రైతులను ఓదార్చి భరోసా కల్పిస్తూ ఇలాంటి వాటికి అధైర్య పడవద్దు అని ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం తరఫున ఏదైనా సాయం అందించడం కోసం మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంలో రైతులు ఇరుగల మహేందర్, సందేవేణి రాజమల్లుయాదవ్, పెద్దెల్లి పోచయ్య, వెల్మ రఘుపతి రెడ్డి ముద్దం కుమార్, తడగొండ ప్రవీణ్ మొదలగు రైతు సోదరులు పాల్గొన్నారు.

## 34 వ సారి రక్త దానం చేసిన సామాజిక కార్య కర్త గొల్ల పెల్లి నరేష్

- **ప్రపంచ తలసేమియా దినోత్సవ సందర్భంగా రక్త దానం చేయటం హర్ష నీయం.**
- **బ్లడ్ డొనేటర్, బ్లడ్ డొనేట్ మోటివేటర్ గొల్లపెల్లి నరేష్**



చొప్పదండి /కరీంనగర్,మే 08 (అక్షరం న్యూస్ )

కరీం నగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామస్తులు, బ్లడ్ డొనేషన్ మోటి వేటర్, సామాజిక కార్య కర్త, చొప్పదండి లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గొల్ల పెల్లి నరేష్ హైదరాబాదులోని స్టార్ హాస్పిటల్స్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ నిమిత్తం తన బి నెగిటివ్ రక్తాన్ని 34 వ సారి దానం చేసి విలువైన ప్రాణాలను కాపాడారు .ప్రపంచ తల సేమియా దినోత్సవ సందర్భంగా తన రక్త దానం చేయడం విలువైన ప్రాణాలను కాపాడడం చాలా సంతోషకరం అని హర్షం వ్యక్తం చేశారు. వైద్యుడు రోగం నయం చేస్తే, రక్త దాత పునర్జన్మ ఇస్తాడు.

అలాగే ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు మరియు వివిధ శుభకార్యాలు రోజులలో రక్తదానం చేసి విలువైన ప్రాణాలు మరియు ప్రతి యువకుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి ముందుకు వచ్చి రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని సామాజిక కార్య కర్త గొల్లపెల్లి నరేష్ కోరారు.

## టిఆర్ఎస్ వెంటే ప్రజలు..


- **కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దు.**
- **దళితుల పట్ల ప్రభుత్వానికి గౌరవం లేదు.**
- **వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి..మాజీ ఎమ్మెల్యే.... బోయినపల్లి వినోద్**




శంకరపట్నం/కరీంనగర్/మే 8 (అక్షరం న్యూస్)

బిఆర్ఎస్ వెంటే ప్రజలంతా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సాయంత్రం బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి గలమెత్తి పాడడంతో సభకు తరలివచ్చిన మహిళలు కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం రేకెత్తింది.కాంగ్రెస్ ఇచ్చే అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయి ఆగం కావద్దని అక్కచెల్లెలను అన్నదమ్ములను కోరారు. మానకొండూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి పోయినా బిఆర్ఎస్ చేసిన అభివృద్ధే కనిపిస్తున్నదని,కాంగ్రెస్ హయాంలో ప్రగతి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రజలు ఇప్పటికే మోసపోయి ఆగమవుతున్నారని,మళ్లీ ఆగం కావద్దన్నారు. పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ మాట్లాడుతూ..దేవుడి పేరుతో రాజకీయం చేసే మోడీ వేములవాడలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజన్నను దర్శించుకున్న మోడీ కనీసం 500 కోట్లయినా ప్రకటించలేదని విమర్శించారు.కాశీ ని వేలకోట్లతో అభివృద్ధి చేసిన మోడీ,దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన రాజన్నకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని వినోద్ కుమార్ ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కెసిఆర్ కిట్ బంద్ అయ్యాయి. గ్రామాలలో త్రాగునీళ్లు సాగునీరు కష్టాలు కాంగ్రెస్ తెచ్చిన మార్పుతో కరెంటు కోతలు మొదలయ్యాయి అన్నారు.దొంగ మాటల కాంగ్రెస్ బిజెపి నమ్మి ప్రజలు మోసపోవద్దని వినోద్ కోరారు.పది సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేసింది ఏమీ లేదని బండి సంజయ్ ని విమర్శించారు. ఢిల్లీలో ఎంపీగా ఉన్నప్పుడు కొట్లాడిన రోడ్లను సంజయ్ తన ఖాతాలో వేసుకున్నాడని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో గెలిపిస్తే..చంటి పిల్లల భవిష్యత్తుకై ఢిల్లీలో కొట్లాడే సత్తా ఉన్న మీ బిడ్డను గెలిపించాలని అక్కాచెల్లెళ్లలకు,అన్నదమ్ములకు, అవ్వ తాతలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంట మైపాల్,జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు,మాజీ ఎమ్మెల్సీ ఎల్ రమణ,జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి,ఫాక్స్ చైర్మన్ ప్రొద్దుటూరు సంజీవరెడ్డి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో డబ్బు స్వాధీనం, వ్యక్తిపై కేసు నమోదు



శంకరపట్నం/కరీంనగర్/మే 8(అక్షరం న్యూస్)

కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం మొలంగూర్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన మోరే విజయ్ దగ్గర సరైన ఆధారాలు లేకపోవడంతో రూ. 58,800/- డబ్బును స్వాధీనం చేసుకొని, సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం, డబ్బులు విక్రయిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609